**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:313 | ఆదివారం జూన్ 14, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




# ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

### విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోడీ

: భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితోపాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు. 16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

# అమర్‌నాథ్ యాత్ర ఏర్పాట్లపై సమీక్ష

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశం



**న్యూఢిల్లీ, జూన్ 13 :**
అమర్‌నాథ్ యాత్ర ప్రశాంతంగా సాగేలా చూసేందుకు, యాత్రా మార్గంలో, పర్యాటక ప్రాంతాల్లోనూ కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సీఏపీఎఫ్), జమ్మూకశ్మీర్ పోలీసు శాఖతోపాటు అన్ని భద్రతా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారు. జులై 3 నుంచి ప్రారంభమయ్యే యాత్ర ఏర్పాట్లపై శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సీసీ కెమెరాలు, నిఘా వ్యవస్థలను విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు. యాత్రలో పాల్గొనే భక్తుల నమోదు, వసతి, వైద్య సేవల నిర్వహణ వంటి అంశాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని యాత్రికుల బృందాల కదలికలను నియంత్రించాలని, శిబిరాల వద్ద భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. యాత్రా మార్గాలతో పాటు ప్రధాన పర్యాటక కేంద్రాల్లోనూ కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఆదేశించారు.

### పెట్టుబడుల వేటలో సీఎం చంద్రబాబు

# సింగపూర్ పర్యటన

- సింగపూర్‌కు సీఎం చంద్రబాబు
- రెండు రోజుల పాటు పర్యటన
- పెట్టుబడుల సన్నాహక రోడ్ షో
- ప్రధాని, మంత్రులతో భేటీ
- మంత్రి నారాయణ బృందం పయనం



మిగతాది 2లో

## నా మీద ఉన్న కోపం నేతన్నల మీద చూపించొద్దు: కేటీఆర్



## ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణం మంత్రులతో కలసి శంకుస్థాపన చేసిన భట్టి



మిగతాది 2లో

# హైదరాబాద్‌లో భారీ వర్షం




పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం అధికారులను అప్రమత్తం చేసిన సిఎం రేవంత్ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశం



మిగతాది 2లో

## సచివాలయ ఉద్యోగాల్లో వైసీపీ కుట్ర: విజయ్ కుమార్

- గత హయాంలో నియామకాల అక్రమాలు
- సొంత కేడర్‌కు ఉద్యోగాలు ఇచ్చుకున్నారు
- కూటమి ప్రభుత్వంలో పారదర్శక డీఎస్సీ
- ఇన్సైడర్లకు ఉద్యోగాలు ఇవ్వని చరిత్ర
- విద్యాశాఖ మంత్రి లోకేష్‌పై బురదజల్లడం హాస్యాస్పదం



2లో

# మరో కీలక మైలురాయి

- కొత్త టెక్నాలజీని పరీక్షించిన డీఆర్‌డీవో
- బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ సామర్థ్యం




2లో

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- మంత్రి పార్థసారథికి వినతిపత్రం అందజేత
- బొల్లవరం హౌసింగ్ లేఅవుట్ల పరిశీలన
- ఇళ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష
- అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరిక
- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం సానుకూల హామీ

**ప్రొద్దుటూరు, జూన్ 13 :**
ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ప్రొద్దుటూరు పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముందుగా శ్రీకృష్ణ ఆలయాన్ని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజార్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు సమర్పించారు.



2లో

# సంపాదకీయం

## పునర్జాగృత కాంగ్రెస్సే ప్రతిపక్ష బలం

భారతీయ సినిమా చరిత్రలో సీక్వెల్స్ అరుదుగా విజయం సాధించాయి. ప్రేక్షకులు సాధారణంగా ఒరిజినల్ హిట్ సినిమాను చూస్తారు, ఆదరిస్తారు. సీక్వెల్ చూడవచ్చేటప్పటికి కొత్తదనం తగ్గిపోతుంది. కథ నిస్సారమైనదిగా అనిపిస్తుంది. ప్రారంభ సినిమాలో పులకింపజేసిన అనుభూతి అంతగా పునరావృతమవదు. ఇటీవల బాక్సాఫీసు రికార్డులు బద్దలు కొట్టిన 'ధురంధర్' అందుకొక మినహాయింపే అయినా చాలా సీక్వెల్స్ మొదటి హిట్ సినిమా మ్యాజిక్‌ను పునః సృష్టించడంలో విఫలమవుతున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీని ఆశ్చర్యకరంగా సవాల్ చేసిన ఇండియా కూటమి.. 2029 సార్వత్రిక ఎన్నికలలోనూ అటువంటి పోటీని సమర్థంగా ఇవ్వగలదా? ఇవ్వగలదనే నమ్మకాన్ని ఇండియా కూటమి 2.0 ఏమాత్రం ఇవ్వలేకపోతోంది. దానికి బదులుగా అంతర్గత నిర్మాణాత్మక ప్రక్షాళనతో దేశ పురాతన రాజకీయ పక్షమైన కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేయవలసిన అవసరమున్నదని చాలామంది భావిస్తున్నారు.మరి గత రెండు సంవత్సరాలలో యమునా నదిలో చాలా నీరు ప్రవహించింది. ప్రధాన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పలు పరాజయాలను మూటగట్టుకున్నది. ఇండియా కూటమికి వెన్నెముకగా నిలిచిన వివిధ ప్రాంతీయ పార్టీలు గణనీయంగా బలహీనపడ్డాయి. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయిన తృణమూల్ కాంగ్రెస్ అంతర్గత తిరుగుబాట్లతో కుదేలయిపోతోంది. మహారాష్ట్రలో శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్) చీలిపోయాయి. ఢిల్లీలో అధికారాన్ని కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ తన ప్రాసంగికతను నిలుపుకునేందుకు నానా ప్రయాసలు పడుతోంది. ఇంకా ఇతర రాష్ట్రాలలోని ప్రతిపక్షాలు అధికారం కోసం ఎంతగా పోరాడుతున్నాయో మనుగడను కాపాడుకునేందుకు అంతగా ప్రాకులాడుతున్నాయి. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమై తమ భావి కార్యాచరణ గురించి సమాలోచనలు జరిపాయి. ఉమ్మడి లక్ష్యం, దార్శనికతతో కంటే 2029 లోక్‌సభ ఎన్నికల అనంతరం నరేంద్రమోదీ తిరిగి అధికారానికి రాకుండా నిలువరించాలనే ప్రగాఢ ఆకాంక్షతో మళ్లీ కలగలసిన రాజకీయ శక్తుల సంకీర్ణంగా ఇండియా కూటమి కనిపిస్తోంది.సమస్యేమిటంటే రాజకీయాలు ఎంతగా అంకగణిత వ్యవహారాలో (ఓట్ల వాటా, సీట్ల సంఖ్య తదితరాలు) అంతగా ప్రజలను సమ్మోహనపరిచే సామర్థ్యం, భావోద్వేగ సంబంధాలతో ముడివడి ఉన్న విషయాలు. సమావేశాలు, సంప్రతింపులతో ఎన్నికల పొత్తులు కుదుర్చుకోవచ్చు. అయితే ఆ పొత్తులలో అవకాశవాదం ఎంతగా ఉన్నదో ఓటర్లు ఇట్టే గ్రహించగలరు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్ పాలన అవినీతిమయమని, బీజేపీతో చాటుమాటు ఒప్పందాలు కుదుర్చుకున్నదని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మరి ఇప్పుడు తృణమూల్, కాంగ్రెస్ నాయకులు ఒకే వేదిక మీద కనిపిస్తున్నారు! కాంగ్రెస్‌కు విరుద్ధంగా ప్రజలకు బీజేపీ ఒక స్పష్టతనిస్తోంది. ఆ పార్టీ భావజాలంతో మీరు ఏకీభవించకపోవచ్చు, దాని పద్ధతులను మీరు వ్యతిరేకించవచ్చు. అయితే ఆ పార్టీకి నేతృత్వం వహిస్తున్నది ఎవరో ఓటర్లకు తెలుసు, ఆ పార్టీ ఏ లక్ష్యాల కోసం పని చేస్తుందో బాగా తెలుసు, అధికారం ఎవరి చేతుల్లో ఉందో కూడా మరీ తెలుసు. వర్తమాన భారత రాజకీయాలలో బీజేపీ ప్రాబల్యం కేవలం నరేంద్ర మోదీకి లభిస్తున్న విశేష ప్రజాదరణ ఫలితం కాదు. ప్రతిపక్షం తరచూ చీలికలు పేలికలై పోతుండడం కూడా అందుకొక కారణం. సదా అంతర్గత జగడాలతో, అనిశ్చిత నాయకత్వాన్ని అందిస్తున్న ప్రతిపక్షం వైపు ఓటర్లు ఎందుకు మొగ్గుచూపుతారు ఈ వాస్తవం దృష్ట్యా ప్రతిపక్షం తన విధానాలు, తీరుతెన్నులను మౌలికంగా మార్చుకోవల్సిన అవసరం ఉన్నది.ప్రతిపక్షాలు ఎదుర్కొంటున్న సవాలు బహుశా ఇండియా కూటమిని పునరుద్ధరించడం కాకుండా మరింత పాత రాజకీయ శక్తి అయిన కాంగ్రెస్ వ్యవస్థను పునరుజ్జీవింప జేయడమేనని చెప్పవచ్చు. ఇది వర్తమాన రాజకీయ కర్తవ్యం. అదలా ఉంచితే భారత రాజకీయాలకు సంబంధించిన బాగా ఆసక్తికరమైన విశేషం ఈనాటి ప్రాంతీయ పార్టీలలో అనేకం కాంగ్రెస్ విశ్వం నుంచి ప్రభవించినవి కావడమే. మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ మూలాలు కాంగ్రెస్‌లోనే ఉన్నాయి. ఆ ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ చీలిక వర్గాలు. నాయకత్వ వివాదాలు, రాజకీయ ఆకాంక్షలు, ప్రాంతీయ రాజకీయాల ఒత్తిళ్ల కారణంగా ఆయా ప్రాంతీయ పార్టీల నాయకులు కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకుని స్వంత పార్టీలను నెలకొలుపుకున్నవారే. అయితే విశాల దృష్టితో చూస్తే వారందరూ ఒకే భావజాల ఆవరణంలో ఉన్నవారే, సందేహం లేదు.ఈ పార్టీలన్నీ తమ నామధేయాలు, రాజకీయ అస్తిత్వాల్లో కాంగ్రెస్ ముద్రను ఎందుకు కొనసాగిస్తున్నాయి ఇందుకు ఒక కారణమున్నది: అవన్నీ కాంగ్రెస్ గర్భాశయం నుంచి పుట్టినవే. గత నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ కుటుంబం వివిధ ప్రాంతీయ పార్టీలుగా చీలిపోయింది. ఆ క్రమంలో బీజేపీ వ్యతిరేక ఓటు చెల్లాచెదురైపోయింది, విభజితమైపోయింది. మరో బలహీన బీజేపీ వ్యతిరేక కూటమిని నిర్మించడానికి బదులు కాంగ్రెస్ చీలిక వర్గాలను పునరేకీకరించే అవకాశాలను ఎందుకు అన్వేషించకూడదు ఒక విలీనం లేదా కనీసం పరస్పర అవగాహనతో ఒక వ్యవస్థీకృత రాజకీయశక్తిగా ఏర్పడడం కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేస్తుంది. ఎన్నికలకు కొన్ని నెలల ముందు నానా పార్టీలతో కట్టే కూటమి కంటే పునరుజ్జీవిత కాంగ్రెస్ చాలా మేలు కాదా? ఇదే జరిగితే ప్రతిపక్షాలకు కాంగ్రెస్ ఒక ప్రధాన కేంద్రంగా ప్రభవిస్తుంది. చిన్న చిన్న పార్టీలతో ప్రభావశీలంగా సంప్రతింపులు జరిపేందుకు కాంగ్రెస్‌కు వెసులుబాటు లభిస్తుంది. అటువంటి ఆలోచన నేడు అవాస్తవికమైనదిగా కన్పించవచ్చు. అయితే రాజకీయాలలో అనూహ్య సంభవాలు ఒక సాధారణ సత్యం.గతంలో ఏం జరిగినా, ఇప్పుడు కాంగ్రెస్ కుటుంబం ఇంకా చీలిపోవడాన్ని ఎందుకు అనుమతించాలి? ఏకీకృత కాంగ్రెస్ ఆలోచన సఫలమవ్వాలంటే, తొలుత కాంగ్రెస్ ఆలోచనలు, ఆచరణల్లో మార్పులు రావల్సిన అవసరమున్నది. ప్రాంతీయ పార్టీలు తిరిగి కాంగ్రెస్ ఛత్రం కిందకు రావాలంటే వాటితో అధికారాన్ని, నాయకత్వాన్ని పంచుకోవడానికి కాంగ్రెస్ అంగీకరించాలి. అయితే ఈ విషయంలో బాధ్యత పూర్తిగా కాంగ్రెస్‌కు మాత్రమే ఉన్నదని భావించడం సరికాదు. ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ వ్యక్తిగత అహాలను పక్కన పెట్టి కుటుంబ ఆసక్తులు, స్వల్పకాలిక ప్రయోజనాలకు అతీతంగా ఆలోచించాల్సిన అవసరమున్నది. అన్ని ప్రాంతీయ పక్షాలూ తమ వైయక్తిక ఆకాంక్షలను విశాల జాతీయ రాజకీయ లక్ష్యాలకు లోబరిచినప్పుడు మాత్రమే శక్తిమంతమైన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవిస్తుంది. అప్పుడు మాత్రమే ప్రతిపక్షం.. బీజేపీ వ్యతిరేక శక్తుల సమాహారం స్థాయి నుంచి ఒక సువ్యవస్థిత రాజకీయ ప్రత్యామ్నాయంగా రూపొందగలదు. ఇది మనలను రాహుల్‌గాంధీ వద్దకు తీసుకువస్తుంది. బీజేపీకి ప్రధాన భావజాల సవాల్‌దారుగా రాహుల్ ప్రజల దృష్టిలో ఉన్నారు. గత పది సంవత్సరాలకు పైగా నిరంతర రాజకీయ దాడులను దీటుగా ఎదుర్కొని నిలబడిన రాహుల్ ప్రతిపక్షానికి ఒక పదునైన సైద్ధాంతిక బలాన్ని సమకూర్చడంలో సఫలమయ్యారు. అయితే బీజేపీ వ్యతిరేక భావజాల శక్తిగా ఉండడమే సరిపోదు. ఎందుకని?ఒక వ్యక్తి కేంద్రంగా కాంగ్రెస్‌ను పునర్నిర్మించలేము. కాంగ్రెస్‌కు ఇప్పుడు అనుభవజ్ఞులైన ప్రాంతీయ నాయకులు, యువ నేతలు, సంస్థాగత సామర్థ్యం, విభిన్న రాజకీయ పక్షాలతో సర్దుకుపోయేందుకు మరింత సుముఖత చూపే విశాల వైఖరి చాలా అవసరం. మరీ ముఖ్యంగా అందరినీ కలుపుకుపోగల రాజకీయపక్షంగా వ్యవహరించడంలో తన స్వతస్సిద్ధ సామర్థ్యాన్ని మళ్లీ చూపాలి. 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రతిపక్షాలు ఒక పెద్ద తప్పు చేశాయి. తమ తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో స్పష్టంగా ప్రకటించకపోవడమే ఆ ఘోర తప్పిదం. ఒక విశ్వసనీయ ఉమ్మడి నాయకత్వ నిర్మాణాన్ని సృష్టించడంలో వైఫల్యానికి అదొక తార్కాణం.

## సచివాలయ ఉద్యోగాల్లో వైసీపీ కుట్ర: విజయ్ కుమార్

మొదటి పేజీ తరువాయి

**మంగళగిరి, జూన్ 13**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2019లో జరిగిన సచివాలయ నియామకాల్లో భారీ అక్రమాలు జరిగాయని, అర్హులైన లక్షలాది మంది నిరుద్యోగుల పొట్టగొట్టి తమ సొంత కేడర్‌కు ఉద్యోగాలు ఇచ్చుకున్నారని ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల కలలను సాకారం చేస్తూ అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ పరీక్షలను నిర్వహిస్తే, ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి బురదజల్లే ప్రెస్ మీట్లు పెడుతున్నారని మండిపడ్డారు.

**పారదర్శకంగా డీఎస్సీ నిర్వహణ**

కూటమి ప్రభుత్వం జాతీయ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో కూడిన కంప్యూటర్ ఆధారిత పరీక్షా వేదిక (సిబిటి) ద్వారా డీఎస్సీని పూర్తి నిష్పక్షపాతంగా నిర్వహించిందని విజయ్ కుమార్ తెలిపారు. ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా, అధునాతన సెక్యూరిటీని ఉపయోగించి, ఒక్క ప్రశ్నపత్రం కూడా లీక్ కాకుండా భద్రతా వ్యవస్థను అమలు చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పరీక్ష రాసిన ఇన్సైడర్లకు టాప్ ర్యాంక్ వచ్చినప్పటికీ ఉద్యోగం ఇవ్వలేదని, అడ్మినిస్ట్రేటివ్ మొరాలిటీకి కట్టుబడిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. ఆనాడు ఏపీపీఎస్సీ ఆఫీసులోని ఇన్సైడర్లకు, వారి బంధువులకు సచివాలయ ఉద్యోగాల్లో టాప్ ర్యాంకులు ఎలా వచ్చాయని ఆయన నిలదీశారు.

**నాడు నిరుద్యోగులకు వంచన**

గతంలో అర్హత సాధించిన అభ్యర్థులే లేక వేలాది సాంకేతిక పోస్టులు ఖాళీగా మిగిలిపోతే, రాత్రికి రాత్రే గ్రేస్ మార్కులు కలిపి అర్హత లేని వారిని వెనుక దారిలో చొప్పించారని విజయ్ కుమార్ దుయ్యబట్టారు. ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులను మోసంచేసి ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వని వైసీపీ నేతలు, నేడు పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్‌పై బురదజల్లడం హాస్యాస్పదమన్నారు. ప్రైవేట్ రిసార్టులలో కూర్చొని ప్రశ్నపత్రాలు దిద్దించి వ్యవస్థలను భ్రష్టుపట్టించిన చరిత్ర జగన్‌దని, అధునాతన పారదర్శకతతో నిరుద్యోగులకు భరోసా ఇస్తున్న చరిత్ర కూటమి ప్రభుత్వానిదని తెలిపారు.

## మరో కీలక మైలురాయి

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ, జూన్ 13**

దేశ రక్షణలో భారత్ మరో కీలక మైలురాయిని చేరుకుంది. శత్రుదేశాల నుంచి ఎదురయ్యే విభిన్న ముప్పులను ఎదుర్కొనేలా మన రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకుంది. బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్, యాంటీ షిప్ వార్‌ఫేర్‌లో కొత్త టెక్నాలజీని డీఆర్‌డీవో విజయవంతంగా పరీక్షించింది. దీనితో దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణుల దాడులను తిప్పికొట్టే సామర్థ్యం భారత్‌కు లభించినట్లయింది. ఈ విషయాన్ని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎక్స్‌లో వెల్లడిస్తూ.. ప్రయోగానికి సంబంధించిన ఫొటోలను షేర్ చేశారు.

దీర్ఘశ్రేణి ఖండాంతర క్షిపణుల ఆట కట్టించే మల్టీలేయర్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ వ్యవస్థను డీఆర్‌డీవో ఇటీవల విజయవంతంగా పరీక్షించింది. జూన్ 10, 11 తేదీల్లో వరుసగా మూడు ఫ్లైట్ టెస్టులు నిర్వహించింది. ఇందులో ఇంటర్‌సెప్టర్లు విజయవంతంగా తమ లక్ష్యాలను ఛేదించి.. బీఎండీ సామర్థ్యాన్ని నిరూపించాయి. ఖండాంతర క్షిపణి ముప్పును ఎదుర్కొనేలా అధునాతన సాంకేతికతతో ఈ డిఫెన్స్ వ్యవస్థను డీఆర్‌డీవో రూపొందించింది.

దీనితో బీఎండీ సామర్థ్యం కలిగిన దేశాల జాబితాలో భారత్ చేరినట్లయింది. ఇక నావెల్ యాంటీ-షిప్ మిస్సైల్ మీడియం రేంజ్ తొలి పరీక్షను కూడా శాస్త్రవేత్తలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవోను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్, మూసాపేట్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోంది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ, డీజీపీ, స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

## నా మీద ఉన్న కోపం నేతన్నల మీద చూపించొద్దు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

సిరిసిల్ల: తన మీద ఉన్న కోపం సిరిసిల్ల నేతన్నల మీద చూపించొద్దని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. స్థానిక నేతన్నలకు బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేసిందన్నారు. సిరిసిల్లలో ఉన్నవి చిన్న కుటీర పరిశ్రమలని చెప్పారు."రైతుల ధాన్యం కొనేందుకు రాష్ట్రంలో కనీసం గన్నీ సంచులు లేవు. ఉన్న బ్యాగులన్నీ రాహుల్ గాంధీకి డబ్బులు పంపేందుకు ఢిల్లీకి వెళ్లాయని అంటున్నారు. వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలు 900 రోజులైనా నెరవేర్చలేదు. హామీల గురించి ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో 119 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరైనా.. కేసీఆర్‌ను మాత్రమే చూడాలి. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉంది" అని కేటీఆర్ అన్నారు.

## పెట్టుబడుల వేటలో సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, జూన్ 13**

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించనున్నారు. జూన్ 14న బెంగళూర్ నుంచి ఆయన సింగపూర్ బయల్దేరి వెళ్లనున్నారు. 2026 సీఐఐ పెట్టుబడుల సన్నాహక రోడ్ షోలో పాల్గొనడంతో పాటు, రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్టులు, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. ముఖ్యమంత్రి వెంట మంత్రి నారాయణ, అధికారుల బృందం వెళ్లనుంది. 16న రాత్రి సీఎం స్వదేశానికి తిరిగి రానున్నారు.

**తొలిరోజు సమావేశాలు**

15వ తేదీన సింగపూర్‌లో భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో సీఎం మొదటగా సమావేశం అవుతారు. అనంతరం స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టుల రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్, యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రాస్ బాచ్ విందు సమావేశంలో పాల్గొంటారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, సీనియర్ మంత్రి లో యెన్ లింగ్, గూగుల్ క్లౌడ్ ఏపీఏపీ అధ్యక్షుడు కరణ్ భజ్వాతో పలు అంశాలపై చర్చిస్తారు.

**రెండోరోజు కార్యక్రమాలు**

16వ తేదీన కాకతీయ కల్చరల్ అసోసియేషన్ సీబీఎన్‌ఏ361ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. ఏపీఏసీ సెమికండక్టర్ రౌండ్ టేబుల్, సుర్బానా జురాంగ్-అమరావతి ప్లానింగ్ సమావేశాల్లో పాల్గొంటారు. సింగపూర్ ఉప ప్రధాని గాన్ కిమ్ యాంగ్ బృందంతో భేటీ అవుతారు. అనంతరం 'వరల్డ్ సిటీస్ సమ్మిట్' లీడర్షిప్ ప్లీనరీలో ప్రసంగించి, అక్కడి ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలిస్తారు. చివరగా సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ బిజినెస్ రోడ్ షోలో పాల్గొంటారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

మొదటి పేజీ తరువాయి

అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని బొల్లవరం హౌసింగ్ లే అవుట్లను పరిశీలించి ఇళ్ల నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్షించారు. లబ్దిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

**వినతిపత్రం అందజేత**

ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంత్రి కొలుసు పార్థసారథిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. స్థానిక ఆర్‌డబి అతిథి గృహంలో జర్నలిస్టులు వారి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. జర్నలిస్టులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు, అర్హులైన పాత్రికేయులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఈ సందర్భంగా కోరారు.

**మంత్రి సానుకూల స్పందన**

వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి కొలుసు పార్థసారథి స్పందిస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ ముక్తియార్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, జమ్మలమడుగు ఆర్డీవో శిరీష, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


## ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

కేవలం దైవభక్తి కోసమే కాకుండా, సమాజంలో మార్పు కోసం విద్యకు , రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాలోని ప్రసిద్ధ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కలిసి ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారంతా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఉన్నతమైన మార్పులు తీసుకురావచ్చని తాము గట్టిగా నమ్ముతున్నట్లు చెప్పారు. గతంలో రేవంత్ రెడ్డి చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన పిప్పిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట ఇచ్చిన కేవలం 37 రోజుల్లోనే నిధులు మంజూరు చేసి, ఈ రోజు భూమి పూజ చేసుకోవడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని రూ. 70 కోట్లతో అద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 2,216 కోట్లతో వివిధ దేవాలయాలను అభివృద్ధి చేసిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందులో భాగంగానే ఇటీవల సరస్వతీ పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించామని, అలాగే రాబోయే గోదావరి పుష్కరాల కోసం కూడా రూ. 802 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవైపు దైవభక్తి కోసం నిధులు ఇస్తూనే, మరోవైపు అన్నదాతలను ఆదుకునేందుకు రూ. 74 కోట్ల వ్యయంతో 'గూడెం లిఫ్ట్ ఇరిగేషన్' పనులను కూడా చేపడుతున్నామని, దీనివల్ల స్థానిక రైతులకు సాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరుతాయని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

## సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ

### 335 మంది డిపెండెంట్ కార్మికులకు నియామక పత్రాలు
### కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి డిపెండెంట్ కార్మికుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన 335 మంది డిపెండెంట్ కార్మికులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటిదని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేసి, బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఉద్యోగాలు సాధించిన యువత క్రమశిక్షణతో పనిచేసి సింగరేణి పురోభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగరేణిని మరింత లాభాల బాటలో నడిపించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూనే, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్మిక కుటుంబాల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు విఠల్), స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యేలు మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణతో పాటు సింగరేణి ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 14**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్ లోని పర్యటించారు.. ఇందులో ప్రధానంగా యూసఫ్ నగర్ హిందూ స్మశాన వాటికను పరిశీలించి అక్కడ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి కమిటీ వేసుకుని ప్రజలుకు ఈ గ్రేవీ యార్డ్ ను అందుబాటులోకి తేవాలని తెలిపారు. అనంతరం రాజీవ్ గాంధీ నగర్ బి బ్లాక్..సెంట్రల్ అల్లాపూర్ ,లక్ష్మీ నగర్ ప్రాంతాల్లో నీటి సమస్య మరియు పొల్యూషన్ వాటర్ వస్తుందని తెలుసుకొని ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచన చేశారు. అనంతరం పర్వత్ నగర్ లో సేవరేజ్ పైప్ లైన్ శేర్లింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించి ఇక్కడ కలవడం వల్ల సమస్య ఎదురవుతుందని దీన్ని కూడా పరిష్కరించాలని సూచించారు .అనంతరం గాయత్రి నగర్ వార్డ్ ఆఫీసులో అసోసియేషన్ సభ్యులు వారితో నిర్వహించిన సమావేశంలో పాల్గొని వారు తెలిపిన సమస్యలు తీసుకుని అధికారులకు అక్కడికక్కడే సమస్యను పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీ చేశారు.. ప్రధానంగా పలు కాలనీలో నీటి సమస్య, రోడ్లు డ్రైనేజ్ సమస్యలను ప్రస్తావించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయిందని.. ఇంతకాలం వేచి చూసామని కానీ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేయడం తప్ప.. చేసింది ఏమీ లేదని గతంలో అభివృద్ధి అంటే కూకట్పల్లి నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉండేదని.. ఎక్కడికక్కడ రోడ్లు, డ్రైనేజ్ మంచినీరు, పార్కులు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని.. అలాగే కుకట్పల్లి నియోజకవర్గంలోని సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు అభివృద్ధి కొరకు 69 కోట్లు నిధులు మంజూరు చేసి మూడు సంవత్సరాల అయిందని దీన్ని అభివృద్ధి చేయమని గతంలో సంవత్సరం క్రితం చెప్పామని. కానీ అధికారులు పట్టించుకోవడం లేదని అలాగే భరత్ నగర్ వరకు 31 కోట్ల రూపాయలతో నాలాభివృద్ధి పనులు కూడా అటకెక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు... ఇక నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కొరకు మళ్ళీ అప్లికేషన్ పెట్టుకోవాలని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 31 వేలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్క నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ అందేలా తాను చర్యలు తీసుకుంటానని.. అలాగే ఎస్ .ఐ. ఆర్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి ఓటును కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు .ఓటు హక్కు ప్రతి పౌరుని హక్కు అని. ఏమాత్రం జాగ్రత్తా గా చూసుకోపోయినా ఓటు పోయే అవకాశం ఉందని తెలిపారు ...దీనికి సంబంధించి క్షుణ్ణంగా ప్రజలు తెలుసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ గౌసుద్దీన్ డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య ,తిరుపతి. బాబా, జావీద్, నూర్, ఖాదిర్, అన్ని విభాగాల అధికారులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..



# మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన వారిని ఉపేక్షించొద్దు విశ్వహిందూ పరిషత్

**చింతపల్లి, జూన్ 13 :జన సముద్రం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం పట్టణంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ నల్లగొండ జిల్లా గోరక్ష ప్రముఖ్ గుర్రం వెంకట రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గుర్రం వెంకటరమణ మాట్లాడుతూ, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు, అత్యాచార యత్నాలు సమాజానికి మచ్చ తెచ్చే సంఘటనలని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, నిందితుడిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళలు, బాలికల భద్రత విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడికి ఎలాంటి రాజకీయ లేదా ఇతర అండదండలు లేకుండా చట్టప్రకారం శిక్ష పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బాధిత బాలిక కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం అందించి అన్ని విధాలుగా ఆదుకోవాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు కోరారు. చిన్నారి విద్య, వైద్యం మరియు కుటుంబ భద్రతకు అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించి, వారికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, నిందితుడికి కఠిన శిక్ష పడే వరకు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం ప్రకటించారు.





# అడ్వాన్స్డ్ టెక్నాలజీ నేర్చుకోవడంలో గ్రామీణ విద్యార్థులు ముందుండాలి: డాక్టర్ రఘు

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మహమ్మద్ అఫ్రోజ్ జూన్ 13 మెట్పల్లి:**

మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం కొంతమంది విద్యార్థులకే పరిమితమవుతోందని, అందుబాటులోకి వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని గ్రామీణ విద్యార్థులు టెక్నాలజీని నేర్చుకోవాలని డాక్టర్ రఘు సూచించారు. రానున్న రోజుల్లో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు (టెక్ స్కిల్స్) కలిగిన వారికి విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు.

మెట్పల్లిలోని ఐక్యూ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్లో శనివారం నిర్వహించిన విద్యార్థుల సర్టిఫికేట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐక్యూ సీఈఓ యాసిన్, ఎండీ మహ్మద్ బిస్మిల్లా ఆధ్వర్యంలో మూడు జిల్లాలకు చెందిన గ్రామీణ విద్యార్థులకు రెండు నెలల పాటు టెక్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్పై శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ ద్వారా అందించిన సర్టిఫికేట్లు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను పెంచుతాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఆధునిక సాంకేతిక రంగాల్లో ముందుకు రావాలని, కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్, డిజిటల్ మీడియా వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. ఈ నైపుణ్యాలు ఆదాయ మార్గాలను సృష్టించడమే కాకుండా సమాజంలో గౌరవాన్ని కూడా తీసుకువస్తాయని పేర్కొన్నారు.కొత్త విషయాలు, కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడంలో ఎలాంటి రాజీ పడొద్దని విద్యార్థులకు సూచించారు. నైపుణ్యాలు కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు, జాబ్ ప్లేస్మెంట్ల విషయంలో తనవంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.

# కుర్మేడ్ ఎక్స్రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం.. చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చింతపల్లి, జూన్ 13 :జనసముద్రంన్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ ఎక్స్రోడ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంత రాములు తన పొలం వద్ద నుంచి టీవీఎస్ ఎక్సెల్ (టీజీ07 కేవ్ 7470) వాహనంపై కుర్మేడ్ ఎక్స్రోడ్ వద్ద ఉన్న హెచ్పీ పెట్రోల్ బంక్కు వెళ్లి పెట్రోల్ నింపించుకొని తిరిగి పొలం వద్దకు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. గొల్లపల్లి రోడ్డుకు చేరుకోగానే టీజీ 07 పి 0429 నంబర్ గల వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి అనంత రాములు వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ ప్రమాదంలో



అనంత రాములు తలకు, చేతులకు, కాళ్లకు మరియు కడుపు భాగంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే స్థానికులు అతడిని మాల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్లోని టిఎక్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అనంత రాములు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ప్రమాదానికి కారణమైన వాహనం నడుపుతున్న వ్యక్తి పేరు కుంచె అనిల్ పోలీసులు గుర్తించినట్లు సమాచారం. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి కానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్**

జూన్ 13 మంచిర్యాల జిల్లా జన్నారం మండల ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ప్రముఖ పరిశ్రమికవేత్త ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ చైర్మన్ మగ్గిడి తిరుపతి పిలుపునిచ్చారు ప్రస్తుతం వ్యాపార వాణిజ్య పారిశ్రామిక రంగాల్లో ప్లాస్టిక్ వినియోగం విస్తృతంగా పెరిగిందని ఇది పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారుతోందని ఆయన పేర్కొన్నారు ప్లాస్టిక్ వస్తువులు సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ వాటి అధిక వినియోగం వల్ల భూమి నీరు గాలి కాలుష్యానికిగురవుతున్నాయని తెలిపారు. అలాగే జీవ వైవిధ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతూ జంతువులు, పక్షులు, జలచరాల మనుగడకు ప్రమాదం కలిగిస్తోందన్నారు. ప్లాస్టిక్ పూర్తిగా కుళ్లిపోవడానికి వందల సంవత్సరాలు పట్టడం వల్ల భవిష్యత్ తరాలకు కూడా ఇది పెద్ద సమస్యగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో జన్నారం మండలంలోని29గ్రామపంచాయతీల ప్రజలు బాధ్యతాయుతం గావ్యవహరించి ప్లాస్టిక్వినియోగాన్ని క్రమంగాతగ్గించాలని ఆయన కోరారు ప్లాస్టిక్ సంచుల స్థానంలో గుడ్డ సంచులు కాగిత సంచులు మరియుఇతర పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు ప్రస్తుత తరం ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు కట్టుబడి పనిచేస్తే రాబోయే తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలమని మగ్గిడి తిరుపతి అన్నారు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ స్ఫూర్తి నంది అవార్డుతో కొంగంటి రాజు కుమార్కు ఘన సత్కారం

**వరంగల్, జూన్ 13(జనసముద్రం)**

వరంగల్లోని కాకతీయ కళా తోరణం సమీపంలోని ఎన్జీవో భవన్లో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కొంగంటి రాజు కుమార్కు తెలంగాణ స్ఫూర్తి నంది అవార్డు ప్రదానం చేశారు.సామాజిక సేవ, ప్రజా సమస్యల పరిష్కారం, అలాగే సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)పై ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఆయన చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ ఈ ప్రత్యేక సేవా పురస్కారాన్ని అందజేశారు.అవార్డు స్వీకరించిన అనంతరం కొంగంటి రాజు కుమార్ మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి తెలంగాణ స్ఫూర్తి నంది అవార్డుకు ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ గౌరవం దక్కేందుకు సహకరించిన డా. చంటి ముదిరాజ్కు, అలాగే సుర ప్రవంతికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాహితీ, సామాజిక, సాంస్కృతిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని కొంగంటి రాజు కుమార్ను అభినందించారు. ఈ అవార్డు ఆయన చేస్తున్న సామాజిక సేవలకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.




# రోడ్డు విస్తరణ డ్రైనేజ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి..

**సామాజిక కార్యకర్త యండి.అంజద్.**

**మిర్యాలగూడ పట్టణం.జూన్ 14.(జనసముద్రం న్యూస్):**



వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు మరియు గ్రామాల నుంచి వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదురుకోకుండా రోడ్డు విస్తరణ మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సామాజిక కార్యకర్త యండి. అంజద్ డిమాండ్ చేశారు,ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ మరియు డ్రైనేజ్ పనుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్షాలు ప్రారంభమైతే రోడ్లపై నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు వరద ముప్పు కూడా పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు,ప్రజల భద్రత ఆరోగ్యం సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు,అవసరమైన నిధులను విడుదల చేసి పనులను వేగవంతం చేయడం ద్వారా వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# వరుస కుంభకోణాల్లో కూరుకుపోయిన కాంగ్రెస్

•ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
•రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్.




వరుస కుంభకోణాల్లో కూరుకుపోయిన కాంగ్రెస్ పార్టీ,వంతపాడుతున్న బిజెపి తెలంగాణ కు చేస్తున్న ద్రోహం అంత ఇంత కాద ని పేర్కొన్నారు అజాహరుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ పవిత్రమైన బి ఆర్ అంబేడ్కర్ సచివాలయం నుండి అన్ని అబద్ధాలు చెప్పారు. రేవంత్ రెడ్డి స్క్రిప్ట్ ఇచ్చి పంపించి,ఆయనేమో ఢిల్లీ చక్కర్లు కొడుతూ.. వెన్నుపోటు పొడవడంలో రీసెర్చ్ చేస్తున్నాడ ని అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్,బిజెపి చేస్తున్న కుంభకోణాల గూర్చి బనకచర్ల, బొగ్గు కుంభకోణం, భూ కుంభకోణం గూర్చి బయటపెట్టి చర్చకు రమ్మంటే రాకుండా... ఇద్దరు మంత్రులకు స్క్రిప్ట్ ఇచ్చి పంపిస్తే వాల్లేమో ఫెయిల్ అయ్యారు. గురుకులాల్లో కుంభకోణం గురించి హరీష్ రావు గారు మాట్లాడింది వాస్తవం.తెలంగాణ సొమ్మును ఢిల్లీకి మరియు ఇతరులకు దోచిపెట్టే కుట్ర. అని తెలిపారు కేసిఆర్ హయాంలో 9 ఏళ్లు నేను గురుకులాల సెక్రటరీగా పని చేసిన అనుభవంతో చెప్తున్న.?కేసి ఆర్ ప్రభుత్వంలో ఒక్క పైస కూడా ఇతరుల జేబుల్లోకి పోకుండా..పిల్లలకు దక్కాలని పని చేసినం. అని ఎవరైనా తప్పులు చేస్తే వెంటనే సస్పెండ్ చేసేవారు. జూన్ వస్తుంది అంటే జనవరిలోనే గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి. పుస్తకాలు,బూట్లు,ట్రంకు బాక్సులు, వంటి సౌకర్యాల గురించి అర్ధరాత్రి వరకు సమావేశాలు జరిగేవి. అని గుర్తు చేశారు 3,4 నెలల్లో బిల్లులు కూడా క్లియర్ అయ్యేవి. విజిలెన్స్ అధికారులను పెట్టి నాణ్యత లోపించకుండా చూసాం.99 శాతం తెలంగాణ బిడ్డలకే టెండర్లు దక్కేలా పనిచేశాం.అని బొల్లారం, నాచారం, పాశమైలారం, కాటెదాన్ లో ఉండే చిన్న చిన్న పరిశ్రమలకు, ఎంఎస్ఎంఈ లకే అవకాశాలు ఇచ్చి టెండర్లు దక్కేలా చూశాం.రేవంత్ రెడ్డి మూటలు మోసి మోసి,రైతులకు గన్నీ బ్యాగులు లేకుండా చేశార ని అన్నారు అంకె కు, సంఖ్య కు తేడా తెలియకుండా మీరు మంత్రులు ఎలా అయ్యారు.?2000 నుండి 3000 కోట్ల కుంభకోణం. 687 కోటాల కుంభకోణం కాద ని ఆరోపించారు 2023 డిసెంబర్ లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే ఈజీగా డబ్బులు ఎలా వస్తాయని ఆలోచించి ... మొత్తం విద్యార్థులు 70 నుండి 80 లక్షలు అయితే..?ప్రభుత్వం సంస్థల్లో విద్యార్థులు 35 లక్షలు. మొత్తం స్కూల్ ఎడ్యుకేషన్, ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనారిటీ మోడల్, కేజీబివి వంటి సంస్థల్లో చదువుతున్నారు.కేసిఆర్ హయాంలో ఒక్కో పాఠశాలల్లో చికెన్ ,మటన్ ,గుడ్లు కూరగాయలు,బియ్యం ఇలా ఒక్కొక్కరికి ఒక్కో కంట్రాక్టు ఇచ్చేవాల్లం.అని చెప్పారు అలా 10 వేల మందిని కాంట్రాక్టర్లను తయారు చేశాం. కేసిఆర్ ఆదేశాల మేరకు అధికారులం కలెక్టర్లకు లేఖలు రాశాం. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక, ఒక మహిళా అధికారిని గురుకులాల సెక్రటరీ చేశార ని విమర్శించారు ఆ సెక్రటరీ, రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి కుట్ర పన్ని ఏమీ చేయకుండా.. ఆరు నెలలు ఒక్కటే చేశారు.. ఏంటంటే ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ డాక్యుమెంటేషన్ తయారు చేశారు. కుక్కను చంపేముందు పిచ్చిదని చెప్పడం కోసం.. తరచు విషాహార ఘటనలు జరుగుతున్నాయి.

పాత కాంట్రాక్టర్లే కారణం. అందుకే కాట్రాక్టర్లము మార్చాలి. తెలంగాణోల్లు వద్ద ని తెలంగాణోల్లు నాణ్యమైన వస్తువులు ఇవ్వరు. అంటూ తప్పుడు ప్రచారం చేశార ని అన్నారు కేసిఆర్ హయాంలో 52 గ్రాం లక్షల గుడ్డు ఇస్తే,ఇపుడురేవంత్ రెడ్డి ప్రభుత్వం సి గ్రేడ్ గుడ్డు ఇచ్చి, రేటు 7 రూ. పెట్టింద ని ట్రంకు బాక్సులు నోట్ బుక్ లుషూలు ఇలా విద్యార్థులకు సంబంధించిన వస్తువులు,ఎన్ని కొంటున్నారో చెబుతున్నారు కానీ.. ఎస్టిమేటెడ్ కాంట్రాక్ట్ విలువ మాత్రం రాయడంలేదు. కాంగ్రెస్ హయాంలో పిల్లలకు కాదు.. రేవంత్ రెడ్డికి మంచి చేస్తున్నార ని సాల్వెన్సీ సర్టిఫికెట్ 10 నుండి 50 కోట్లుఈఎండి 2 కోట్లు.. 5 కోట్లు.. ఇలా పెట్టారు.టర్నోవర్ ఏటా 30 కోట్లు , 200 కోట్లు కేసిఆర్ హయాంలో శ్రీ చైతన్య నారాయణ ఏవీ వద్దు, గురుకులాలు కావాలని విద్యార్థులు వచ్చేవారు. కానీ ఇప్పుడేమో ఢిల్లీ నుండి దోచుకోవడానికి తెలంగాణకు వస్తున్నార ని వివరించారు అజారుద్దీన్ క్లీన్ బౌల్డ్.. సెల్ఫ్ బోల్డ్ ... స్టంప్ ఔట్ అయ్యారు. మీరు మాకు హీరో... కానీ మంత్రి అయ్యాక జీరో అయ్యారు. అజారుద్దీన్ కు ఏదీ తెలియదు. సెంట్రలైజ్డ్ టెండర్ల నిర్ణయం వల్ల ఎవరికి అవకాశం లభించిందో చూద్దాం. అని స్పూన్,కప్పు ,ప్లేట్,గ్లాస్ కటోర... వరల్డ్ ఫా ప్రై.లి. కంపెనీ.నోట్ బుక్స్... సంతన్ ఓవర్సీస్ ప్రై.లి.కరెన్సీ నోట్లు నాన్ జుడీషియల్ పేపర్ మీద వాటర్ మార్క్ ఉంది... విద్యార్థుల నోట్ బుక్స్ కి ఎందుకు? గతంలో మన తెలంగాణ నుండే నోట్ బుక్స్ సేకరించేద ని అన్నారు పిఈటీ డ్రెస్, ట్రాక్ సూట్, నైట్ డ్రెస్ ... మఫత్ లాల్ ఇండస్ట్రీస్ గుజరాత్ స్కూల్ బాగ్స్ షూ.. టై... క్షిప్రా ఎంటర్ ప్రైజెస్ అని గతంలో ఇవన్నీ నాచారం లో ఉండే పేదలకు ఎంఎస్ఎంఈ కంపెనీలకు ఇచ్చేవాల్లం. కార్పెట్,బెడ్ షీట్,టవల్,బ్లాంకెట్...... కూడా మఫత్ లాల్ కి కట్టబెట్టార ని విమర్శించారు మేము టెస్కో వారికి ఇచ్చేవాల్లం చేనేత కార్మికుల నుండి తీసుకొని విద్యార్థులకు ఇచ్చేవాల్లం. అని చర్లపల్లి చంచల్ గూడ జైలు నుండి పని చేసే కార్మికుల నుండి సేకరించేవారం. రేవంత్ రెడ్డి మీరు కూడా రెండు సార్లు జైలుకు వెళ్లారు కానీ, మీకు మీ తోటి ఖైదీల మీద కూడా సానుభూతి లేద ని విరుచుకుపడ్డారు యూనిఫాం క్లాత్ మఫత్ లాల్ ట్రంక్ బాక్సులు.... చింతామని పరాస్వంత్ ఎంటర్ ప్రైజెస్ రమేష్ జైన్. అని లిడ్ క్యాప్ అనే సంస్థ చర్మకారుడు మాదిగ కోసం పెట్టింద ని కానీ ఇపుడు ఒక్క ముదిగలు ఉండరు.. కేవలం రమేష్ జైన్ ఉంటడ ని కేంద్రీయ బంఢార్, హాకా అంటే కేడా రమేష్ జైన్ చేతిలోనే.. అందుకే ఐడి కార్డు.... కేంద్రీయ భండార్ కు అప్పజెప్పార ని దుయ్యబట్టారు ఈ విధంగా మీ కుంభకోణం687 కాదు... 2000 నుండి 3000 కోట్లు.మే 30 తేదీన ఇందిరా పార్క్ లో ధర్నా ఉందని, మే 29 నాడు

ఆకస్మాత్తుగా ఒక సర్క్యులర్... కేసిఆర్ హయాంలో మాదిరిగానే టెండర్లు నిర్వహిస్తామని.ప్రభుత్వ రంగ సంస్థల్లో ఏ వస్తువులు తీసుకున్నా ఎంఎస్ఎంఈ లకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆనాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జీవో నెం 51 2010 లో తెచ్చింది. కేసి ఆర్ ఆ జీవోను అమలు చేశారు. కానీ రేవంత్ రెడ్డి అమలు చేయడం లేద ని ఆరోపించారు మన షూస్ అనే కంపెనీ పెట్టుకున్న యువకుడు.. కాంట్రాక్టు కావాలని అప్లికేషన్ పెట్టుకుంటే పట్టించుకోలేదు. దీనికి 300 కోట్ల టర్నోవర్ కావాలి. మాదిగ యువకుడు ఎలా తెస్తాడు. అడ్లూరి లక్ష్మణ్ గారిని కలిసి వినతిపత్రం ఇచ్చాడు. వినతి పత్రం తీసుకొని ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖ రాస్తే పట్టించుకోలేద ని అన్నారు రమేష్ జైన్ చర్మకారుడా.. చెప్పులు కుట్టాడా ఆయనకు ఎలా ఇచ్చారు?.గతంలో బంకర్ బెడ్ 8వేలు డెస్క్ లు 8 వేలకు ఇచ్చేవారు. కానీ ఇపుడు 33 వేలు. ఇలా కుంభకోణాలకు పాల్పడుతున్న వారందరి కోసం స్పెషల్ బారక్ పెడుతం. అని తెలిపారు టి ఎస్ ఎండిసి ఆసుపత్రుల్లో వాడే బెడ్స్ కూడా తెలంగాణ నుండి సేకరించడం లేదు. అసలు తెలంగాణ వాల్లంటే ఎందుకింత కోపం? ఎందుకింత చిన్నచూపు. అని ప్రశ్నించారు చంద్రబాబు శిష్యుడు అయినంత మాత్రాన.. ఎలాగూ జై తెలంగాణ అనరు.. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడే వాల్ల సినిమాలకేమో. హరిహర వీరమల్లు లాంటి వాటికి టికెట్ రేట్లు పెంచారు. పిల్లలు జీవితాలను నాశనం చేసే కుంభకోణం. అని మైనర్ పిల్లలకు ఎలాగూ న్యాయం చేయరు. ఇలా కుంభకోణాలు చేసి, తిరిగి పిల్లల జీవితాలతో ఆడుకోకండి. రేవంత్ రెడ్డి ,హిట్లర్ కంటే నీచమైన చరిత్ర మీది.అని ప్రశ్నించారు అంబేద్కర్ ఫూలే ఐలమ్మబెల్లి లలిత అమర వీరుల స్థూపం ఎక్కడైనా ఓకే చర్చకు సిద్దం. అని అజారుద్దీన్ నాకేం తెలియదు.. ఆఫీసర్ ను అడగండి అంటున్నారు. శ్రీధర్ బాబు ఇండస్ట్రీస్ మంత్రిగా ఎందుకు మాట్లాడర ని మండిపడ్డారు పేద వర్గాల నుండి వచ్చిన సీతక్క ఎందుకు మాట్లాడరు. ఎస్సీ ఎస్టీ బిసి వర్గాల ఎమ్మెల్యేలు మా వర్గాల వారికి తెలంగాణ వారికి టెండర్లు కాంట్రాక్టులు ఇవ్వాలని గొడవ చేయాల ని మహిళా సహకార సంఘాలకు టెండర్లు ఇస్తామని చెప్పి... మోసం చేశారు. కోటి మందిని కోటీశ్వరులను చేయడం కాదు. కనీసం ఒక్క రూపాయి టెండర్ కూడా ఇవ్వడం లేదు. జీవో నెం 17 వ్యతిరేకంగా ... జిల్లాల్లో ధర్నాలు చేసి కలెక్టర్లు వినతి పత్రం ఇస్తే ....కలెక్టర్లే జీవో నెం 17 అంటే ఏంటని అంటున్నార ని అన్నారు కానీ రేవంత్ రెడ్డి 18 గంటల రివ్యూ చేస్తే అధికారిలు పారిపోతున్నారని చెప్పారు. ఈ టెండర్ నిబంధనలు పార్క్ హయత్ లాంటి హోటళ్లలో రూపొందించారు. అందుకే కలెక్టర్లకు తెలియదు. దీనిమీద సిట్ వేయాలి.విజిలెన్స్ దాడులు జరిగాల ని రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో విచారణ జరగాల ని అన్నారు చేవెళ్ల కామారెడ్డి డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదు.? సిఎం రమేష్ కు ఎలా కాంట్రాక్టు ఇచ్చారు. తెలంగాణేతరులకు ఇచ్చిన టెండర్లు రద్దు చేయాలి.. తెలంగాణ ప్రజలకు టెండర్లు ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాల ప్రభుత్వం.అని ఆగ్రహం వ్యక్తం చేశారు

# ఆర్ఓని ఉరి వేసిన తప్పులేదు

•టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామానియంత దేశంలో ఉన్నామా అనుమానం కలుగుతుంద ని కేసు లేదు ఏమి లేదు నోటీసు మాత్రమే ఇచ్చింద ని పేర్కొన్నారు ఖీఅఈ లేనపుడు కేసు ఎక్కడిదిపసలేని కేసును పట్టుకొని దుర్బుద్ధితో నోటీసు మాత్రమే ఇచ్చింద ని ఆర్ ఓ కి తిరస్కరించే అధికారం లేకున్న తిరస్కరించారుఆర్ఓని ఉరి వేసిన తప్పులేద ని రాజ్య సభలో బలం పెంచుకోవాలని కుట్రకు పూనుకున్నార ని ఆరోపించారు గాంధేయ వాది నియయితికి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ ప్రధాని మంత్రి ఆఫీసు ఇన్వాల్వ్ అయ్యి కేసును తప్పుదోవ పట్టించారుఈ విషయంలో ఉరి వేసిన తప్పులేద ని అన్నారు రాజకీయ ఒత్తిడి వల్ల ఆర్ఓ ఆఫీసులో కూర్చునిప్రధాని నియంత లా వ్యవహరించడం శోచనీయం అని సుప్రీంకోర్టు లో కూడా న్యాయం జరగలేద ని పేర్కొన్నారు బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయిమీనాక్షి నాకు సోదరి లాంటివార ని 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరంమీనాక్షి గారిని బలి చేశార ని తెలిపారు మీనాక్షి విషయంలో కొంత మంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందిబీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నార ని లీకు వీరులు గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారు ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి మాపై బురద జల్లుతున్నార ని అన్నారు రాజకీయాల్లో విభేదాలు సహజం.అంత మాత్రాన కుట్రకు పాల్పదరుఓటు చోరీ చేసి..ఇప్పుడు సీటు చోరీ చేశార ని ప్రధాని ఇంతలా దిగజారి ప్రవర్తించడం సిగ్గుచేటు మీనాక్షి గారికి కేసుకు అసలు సంబంధం లేద ని వెల్లడించారు రాజ్యాంగాన్ని ఇంత దుర్మార్గంగా అవమానీస్తారాకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఇలా వ్యవహరిస్తే మోడీ ప్రధాని అయ్యేవారాముఖ్యమంత్రి అయ్యేవారాబెంగాల్ ,మహరాష్ట్ర లో బీజేపీ ఏం చేసిందో దేశ ప్రజలు చూశార ని అన్నారు 12 ఏళ్లలో మోదీ చేసింది ఏమి లేదుషబ్బీర్ అలీ ఆరోపణలు పై తొందరపడి స్పందించాల్సిన అవసరం లేద ని నా ఆస్తులు, నా వ్యక్తిత్వం నేను ఏంటో నిజామాబాద్ ప్రజలకు తెల్సుచంద్రశేఖర్ రెడ్డిని స్వయంగా షబ్బీర్ అలీ సీఎం సమక్షంలో చేర్పించార ని గుర్తు చేశారు షబ్బీర్ అలీకి షోకాజ్ ఇచ్చాంఇన్నాళు రాజకీయాలూ ఉంది షబ్బీర్ అలీ అలా మాట్లాడటం సబబు కాద ని అన్నారు మహిళలను చులకన చేసి మాట్లాడటం విచారకరంఏడాది కిందటి మాట్లాడిన ఆడియో బయటకు వచ్చింద ని కేటీఆర్ స్పందించాల్సింది మీనాక్షి నటరాజన్ గురించినేను ఏంటో కేటీఆర్ కంటే హరీష్ రావుకు బాగా తెలుసుప్రాంతీయ తత్వం రెచ్చగొట్టి బిఆర్ ఎస్ అధికారంలోకి వచ్చారని పవన్ కళ్యాణ్ తెలుసుకోవాల ని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాలు సమానంఫోర్త్ సిటీ అడ్డుకుంటామని అనడం మూర్ఖత్వం అని బిఆర్ ఎస్ పార్టీకి రాష్ట్రంలో అధికారం లేదుమళ్ళీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని రేవంత్ రెడ్డి మీద వ్యక్తిగత కక్ష్యతో మాట్లాడితేపదేళ్ల కాలంలో ఆర్థిక విధ్వంసం ,భూ దోపిడీ, అప్పు పై వివరణ ఇచ్చి బస్సు యాత్ర, పాదయాత్ర లు చేయండ ని తెలిపారు పాదయాత్రలు రాజకీయాల్లో అనేక సార్లు మలుపు తిప్పిన ఘటనలు ఉన్నాయికాంగ్రెస్ జీవన్ రెడ్డి ది ముగిసిన అధ్యాయం అని అరాచకం చేస్తామని బీజేపీ ఎంపీ అరవింద్ నిస్సిగ్గుగా ఒప్పుకుంటున్నారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇప్పుడు ఉన్న 8 మంది బీజేపీ ఎంపీలు ఓడిపోతార ని అన్నారు

## రోడ్లపై వర్షపు నీరు ఎక్కువ సమయం నిల్వ ఉండకుండా త్వరితగతిన చర్యలు

•వాతావరణ శాఖ నగరంలో భారీ వర్ష సూచనలు జారీ చేసిన నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది.
•ఇందులో భాగంగానే హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ వాటర్ లాగింగ్ ప్రాంతాలను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.


జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయల్ దేవిస్, ఐపీఎస్, డీసీపీ ట్రాఫిక్ అవినాష్ కుమార్, ఐపీఎస్, కాజల్, ఐపీఎస్ లతో కలిసి ఆయన లక్డీకాపూల్, మసబ్ ట్యాంక్, పంజాగుట్ట శ్మశాన వాటిక, కేబీఆర్ పార్క్ జంక్షన్, తదితర వాటర్ లాగింగ్ పాయింట్లను సందర్శించారు. రోడ్లపై వర్షపు నీరు ఎక్కువ సమయం నిల్వ ఉండకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, నీరు సులువుగా పోయేలా తగిన ఏర్పాట్లు చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి, విద్యుత్ శాఖ, తదితర ప్రభుత్వ విభాగాలలో నిరంతరం సమన్వయం చేసుకుంటామని వివరించారు. భారీ వర్షాలు కురిసే సమయంలో ప్రజలు వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు. వర్షాల సూచనపై వాతావరణ శాఖ, పోలీసుల సూచనలను గమనించి.. అందుకు అనుగుణంగా ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని పేర్కొన్నారు. రోడ్లపై ప్రయాణించేటప్పుడు మ్యాన్‌హోల్స్, తెరిచిన డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాల పట్ల ప్రజలు, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగర ప్రజలకు ఏదైనా అత్యవసర సహాయం లేదా ఇబ్బంది ఎదురైతే తక్షణ సహాయం కొరకు డయల్ 100/112ను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## వర్షంలోనూ ప్రజాసేవలో సైబరాబాద్ పోలీసులు

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈరోజు కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు, సిబ్బంది రోడ్లపై ప్రత్యేకంగా విధులు నిర్వర్తిస్తున్నారు.ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ ట్రాఫిక్ సజావుగా సాగేలా చర్యలు చేపడుతున్నారు. అదే విధంగా లా అండ్ ఆర్డర్ సిబ్బంది ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ, వర్షం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అండగా నిలుస్తున్నారు.వర్షపు నీటితో నిండిన ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా సూచనలు చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించేందుకు అన్ని పోలీసు యంత్రాంగాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయి.ప్రజలు కూడా అవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని, ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కేసు చేరవేసిన వారిపై ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకుంటాం

TPCC President mlc మహేష్ కుమార్ గౌడ్



8 వ తేదీ మీనాక్షి నటరాజన్ కేసు పబ్లిక్ డొమైన్ లోకి వచ్చింద ని కేసు చేరవేసిన వారిపై ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకుంటాం అని అన్నారు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణలో బీజేపీ, కేంద్ర ప్రభుత్వం, ప్రధాని కార్యాలయం ఇన్వాల్వ్ అయ్యింద ని ఇదొక్క పస లేని, సంబంధం లేని కేసు నటరాజన్ నామినేషన్ తిరస్కరణ అనేది దేశ రాజకీయాల్లో ఒక కళంకం అని చెప్పారు మీనాక్షి నటరాజన్ పై కేసు లేదు క్రైమ్ నంబర్ లేదు ప్రైవేట్ కేసు ఆధారంగా నామినేషన్ తిరస్కరించడం హేయమైన చర్య దేశం లో మోదీ చర్యలు పరాకాష్ట ల మారాయ ని అన్నారు

# ట్యాంకర్ల తిప్పలు తప్పాయ్.. భూగర్భ జలాలు ఉప్పొంగాయ్..!

•సాకారమవుతున్న సుస్థిర జల భద్రత..
•వర్షకాలంలో వర్షపు నీటితో రీఛార్జ్..
•ఆ తర్వాత ఆర్వో వృథా నీటితో నిరంతర జల పోషణ
•జల సంరక్షణలో ఆదర్శం 'అనుహర్ పర్పుల్ ట్యూన్స్' అపార్ట్‌మెంట్



వేసవి వచ్చిందంటే చాలు నగరవాసులకు నీటి ట్యాంకర్ల వేట మొదలవుతుంది. వేలాది రూపాయలు కుమ్మరించినా చుక్క నీరు దొరకని పరిస్థితి. సరిగ్గా గత ఏడాది మణికొండ రోడ్ నంబర్ 26లోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని 'అనూహర్ పర్పుల్ ట్యూన్స్' అపార్ట్‌మెంట్ వాసులు కూడా ఇలాంటి గడ్డు కాల్యాన్నే ఎదుర్కొన్నారు. కేవలం ట్యాంకర్ల కోసమే ఏకంగా రూ.90 వేలు ఖర్చు చేయాల్సి వచ్చింది. అయితే, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనుకున్న ఆ అపార్ట్‌మెంట్ నివాసితులు.. కేవలం చేతులు ముడుచుకుని కూర్చోకుండా జల సంరక్షణకు నడుం బిగించారు. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మార్గదర్శకత్వంలో చేపట్టిన 'ఇంటింటి ఇంకుడు గుంత' ప్రయోగం ఇప్పుడు అద్భుత ఫలితాలను ఇస్తూ నగరంలోని మిగతా సొసైటీలకు ఆదర్శంగా నిలిచింది. గత ఏడాది ఎదురైన నీటి ఎద్దడిని గుణపాఠంగా తీసుకున్న అపార్ట్‌మెంట్ వాసులు శాశ్వత జల భద్రత వైపు అడుగులు వేశారు.జలమండలి వాటర్ హార్వెస్టింగ్ ఓఎస్డీ సత్యనారాయణ సంప్రదించి వారి సాంకేతిక సలహాలతో అపార్ట్‌మెంట్ ప్రాంగణంలోని బోర్‌వెల్ సమీపంలో ఒక శాస్త్రీయమైన వర్షపు నీటి నిల్వ (ఇంకుడు) గుంతను నిర్మించారు. అపార్ట్‌మెంట్ టెర్రస్ (పైకప్పు) పై పడే ప్రతి వర్షపు చుక్క వథా కాకుండా, అన్ని పైపులను కేంద్రీకత వ్యవస్థ ద్వారా అనుసంధానించి నేరుగా ఈ ఇంకుడు గుంతలోకి మళ్లించారు. దీనివల్ల వర్షపు నీరంతా భూమిలోకి ఇంకి, భూగర్భ జల మట్టం పెరగడానికి బలమైన పునాది పడింది.పెరిగిన బోరు బావుల జలకళకొద్ది నెలలకే వర్షాకాలం ప్రారంభం కావడంతో ఈ వినూత్న ప్రయత్నానికి తొలి ఫలితం దక్కింది. కురిసిన ప్రతి వర్షపు నీరు ఇంకుడు గుంత ద్వారా భూగర్భంలోకి చేరి, అడుగంటిన బోర్‌వెల్‌ను రీఛార్జ్ చేయడం ప్రారంభించింది.అంతకుముందు ఎండిపోయే స్థితికి చేరిన బోర్లలో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ వచ్చింది. సమిష్టి కృషితో ప్రకృతి ప్రసాదించిన వాన నీటిని ఒడిసిపట్టడం వల్ల భూగర్భ జలాలు ఎంత వేగంగా పునరుజ్జీవం పొందుతాయో ఈ ప్రయోగం కళ్లకు కట్టినట్లు నిరూపించింది.ఆర్వో వృథా నీటితో నిరంతర జల పోషణతొలి ప్రయత్నం విజయవంతం కావడంతో అపార్ట్‌మెంట్ వాసులు మరో వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. సాధారణంగా ప్రతి ఫ్లాట్‌లో వాడే వాటర్ ప్యూరిఫైర్ల నుండి సగానికి పైగా నీరు వృథాగా బయటకు పోతుంటుంది. ఈ ఏడాది ఆ వృథా నీటిని డ్రైనేజీ పాలు చేయకుండా, అపార్ట్‌మెంట్‌లోని అన్ని ఫ్లాట్ల ఆర్ఓ అవుట్‌లెట్ పైపులను ఒకే లైనుకు అనుసంధానించి ఇంకుడు గుంతకు కనెక్ట్ చేశారు. దీనివల్ల ఇళ్లలో శుద్ధి ప్రక్రియ జరిగినంత సేపూ ఆ వృథా నీరు నిరంతరాయంగా భూమిలోకి ఇంకుతూ 24 గంటలూ భూగర్భ జలాల రీఛార్జ్ ప్రక్రియకు ఊతాన్ని ఇస్తోంది.రెండున్నర నెలలుగా 'జీరో' ట్యాంకర్స్:ఈ రెండు వినూత్న ప్రయోగాల కలయికతో అపార్ట్‌మెంట్ జలవనరుల రూపురేఖలే మారిపోయాయి. వర్షపు నీరు, ఆర్ఓ వ్యర్థ జలాల నిరంతర రీఛార్జ కారణంగా ఎండిపోయే దశకు చేరిన అపార్ట్‌మెంట్ బోరుబావి మళ్లీ జలకళను సంతరించుకుంది. దీని ఫలితంగా, గత రెండున్నర నెలలుగా ఈ అపార్ట్‌మెంట్ వాసులు ఒక్క నీటి ట్యాంకర్ కూడా బుక్ చేయాల్సిన అవసరం రాలేదు. ప్రతి నెలా అయ్యే వేల రూపాయల మెయింటెనెన్స్ ఖర్చు మిగలడమే కాకుండా, అపార్ట్‌మెంట్ కమ్యూనిటీకి దీర్ఘకాలిక జల భద్రత లభించింది. పర్యావరణహితమైన ఈ విధానం ద్వారా అటు అపార్ట్‌మెంట్ నివాసితులకు ఆర్థిక ఊరట, ఇటు భూమాతకు జల సంరక్షణ చేకూరాయి. చిన్నపాటి సమాజ భాగస్వామ్యం, సరైన ప్రణాళిక ఉంటే ఎంతటి నీటి సంక్షోభాన్ని అయినా ఎదుర్కోవచ్చని ఈ విజయం నిరూపించింది.మనం నీటిని కాపాడితే.. ఆ నీరు మనల్ని కాపాడుతుంది: అశోక్ రెడ్డి,ఎండీ,జలమండలి.'ఈ రోజు మనం నీటిని కాపాడితే, రేపు ఆ నీరు మనల్ని కాపాడుతుంది' అనే సందేశాన్ని 'అనుహర్ పర్పుల్ ట్యూన్స్' వాసులు బలంగా చాటుతున్నారు. భవిష్యత్తులో నగరంలో భూగర్భ జలాల సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని, ప్రతి ఇల్లు, ప్రతి అపార్ట్‌మెంట్‌లో ఇలాంటి ఇంకుడు గుంతల నిర్మాణం లేకపోతే రాబోయే రోజుల్లో నీటి చుక్క కోసం అల్లాడక తప్పదు. పర్యావరణ హితమైన, శాశ్వత నీటి భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలను చేపట్టాలి.ఇంకుడు గుంతలు ప్రతి ఇల్లు, అపార్ట్‌మెంట్‌లో తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో ఈ ఏడాది మే, జూన్ నెలల్లో సుమారు 12 వేల అపార్ట్‌మెంట్లలో బోర్‌వెల్లు ఎండిపోయాయని తెలిపారు. హైదరాబాద్ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున భూగర్భ జలాల క్షీణత నమోదవడం ఇదే తొలిసారని పేర్కొన్నారు.ప్రతి భవనంలో వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టకపోతే వచ్చే ఏడాది వేసవిలో భూగర్భ జలాల కొరత మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. గోదావరి ఫేజ్-2, ఫేజ్-3 నీటి ప్రాజెక్టులు పూర్తయ్యే వరకు నీటి వనరుల పరిరక్షణపై ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించాలంటే ప్రతి పౌరుడు వర్షపు నీటి సంరక్షణలో భాగస్వామి కావాలని ఆయన కోరారు.వర్షపు నీరు, ఆర్ఓ వ్యర్థ జలాల ప్రయోగం ఫలితాలు:నీటి ట్యాంకర్లపై ఆధారపడటం పూర్తిగా తగ్గింది. అపార్ట్‌మెంట్ నెలవారీ నిర్వహణ (మెయింటెనెన్స్) ఖర్చులు భారీగా ఆదా అయ్యాయి. భూగర్భ జలమట్టం పెరిగి, బోరుబావులకు నిరంతర జలకళ వచ్చింది. వర్షపు నీటితో పాటు ఆర్ఓ వృథా నీటిని సైతం సద్వినియోగం చేసుకున్నారు.పర్యావరణ అనుకూల విధానాలతో అపార్ట్‌మెంట్ కమ్యూనిటీకి శాశ్వత నీటి భద్రత లభించింది.

# ప్రతి రోజూ నీళ్లు తాగండి, ఆరోగ్యంగా ఉండండి!



- శరీరంలో నీటి లోపం అనారోగ్యానికి దారి తీస్తుంది.
- రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తాగండి.
- జీర్ణక్రియ మెరుగవుతుంది.
- శరీరంలోని విషపదార్థాలు బయటకు వెళ్తాయి.
- చర్మం ఆరోగ్యంగా, మెరుస్తుంది.

### నీరు తాగడానికి బెస్ట్ టైమ్స్



- లేవగానే ఖాళీ కడుపుతో 1 గ్లాస్
- భోజనానికి 30 నిమిషాల ముందు
- మధ్యాహ్నం భోజనం తర్వాత
- రాత్రి నిద్రపోయే ముందు

## ఈ రోజు ఆరోగ్య చిట్కా

### ఉషఃకాల నడక



ఉషఃకాల నడక శరీరానికి, మనసుకు ఎంతో మేలు చేస్తుంది. రోజూ 30 నిమిషాలు నడిస్తే గుండె ఆరోగ్యం మెరుగవుతుంది, బరువు నియంత్రణలో ఉంటుంది, ఒత్తిడి తగ్గుతుంది.

- గుండె బలంగా ఉంటుంది
- బరువు నియంత్రణలో ఉంటుంది
- శక్తి పెరుగుతుంది
- మనసు ప్రశాంతంగా ఉంటుంది

## పోషకమైన ఆహారం, ఆరోగ్యానికి మహా ధనం



సమతుల్య ఆహారం శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తుంది. పండ్లు, కూరగాయలు, పప్పులు, ధాన్యాలు, గింజలను ఆహారంలో చేర్చుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది.

- పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినండి
- పూర్తి ధాన్యాలు తీసుకోండి
- ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోండి
- తగినంత నీరు తాగండి

## ఆయుర్వేద చిట్కా

### తులసి ఆకు ఉపయోగాలు



- జలుబు, దగ్గు తగ్గుతుంది.
- రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- జీర్ణక్రియ మెరుగవుతుంది.
- శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది.

## మంచి నిద్ర.. మంచి ఆరోగ్యం



రోజుకు 7-8 గంటల నిద్ర శరీరానికి చాలా అవసరం. నిద్రలేమి వల్ల అలసట, ఒత్తిడి, దృష్టి లోపం వంటి సమస్యలు వస్తాయి.

- నిశ్చిత సమయానికి నిద్రపోండి
- మొబైల్, టీవీ దూరంగా పెట్టండి
- ప్రశాంతమైన వాతావరణంలో నిద్రించండి
- రాత్రి తేలికపాటి ఆహారం తీసుకోండి

## గృహచిట్కా

### నిమ్మకాయతో ఆరోగ్య ప్రయోజనాలు



- విటమిన్ C అధికంగా ఉంటుంది.
- రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- జీర్ణక్రియ మెరుగవుతుంది.
- శరీరాన్ని శుద్ధి చేస్తుంది.

ప్రతి రోజూ ఉదయం గోరు వెచ్చని నీళ్లలో నిమ్మరసం కలుపుకొని తీసుకోండి.

## ఆరోగ్యంగా ఉండటానికి బంగారు నియమాలు

- సమతుల్య ఆహారం
- నిత్యం వ్యాయామం
- తగినంత నీరు
- సరిపడ నిద్ర
- ఒత్తిడి తగ్గించుకోండి
- పొగ త్రాగడం మానండి

### గమనిక

ఈ చిట్కాలు పాటించడం ద్వారా మీరు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించవచ్చు.

**ఆరోగ్యం మీ చేతులోనే!**

ఆరోగ్యమే మహాభాగ్యం. నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. చిన్న చిన్న అలవాట్లు పెద్ద మార్పులను తీసుకురాగలవు.

**నీరు ఎక్కువగా తాగండి**

రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

**పోషకాహారం తీసుకోండి**

ఆకుకూరలు, పండ్లు, పప్పుధాన్యాలు, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**రోజూ వ్యాయామం చేయండి**

రోజుకు 30 నిమిషాల నడక లేదా వ్యాయామం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు నియంత్రణలో ఉంటుంది.

**తగినంత నిద్ర అవసరం**

రోజుకు 7-8 గంటల నిద్ర శరీరానికి విశ్రాంతినిస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.

**ఒత్తిడిని దూరం చేసుకోండి**

యోగ, ధ్యానం వంటి పద్ధతులు మానసిక ప్రశాంతతను పెంచి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

**ఆయుర్వేద చిట్కా**

ప్రతిరోజూ ఉదయం గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె కలిపి తాగితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

# అటు ప్రభాస్... ఇటు మహేశ్





చిత్రసీమలో ఎప్పటికప్పుడు కొత్త కాంబినేషన్‌లు ప్రేక్షకుల్ని ఊరిస్తుంటాయి. అవి అభిమానుల్లోనూ, ప్రేక్షకుల్లోనూ ప్రత్యేకమైన ఆసక్తిని రేకెత్తిస్తుంటాయి. అలా తెలుగులోనూ ఇప్పుడు రెండు కలయికల్లో సినిమాలపై జోరుగా చర్చ సాగుతోంది. మహేశ్‌బాబు - బుచ్చిబాబు సానా కలయికలో సినిమా ఒకటైతే, ప్రభాస్ - ఆదిత్యధర్ కాంబినేషన్ మరొకటి. 'ధురంధర్' వరుస సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఆదిత్యధర్. ఆయన, ప్రభాస్ జట్టు కడితే ఆ కలయిక మరింత ప్రత్యేకం కానుంది. అందుకే బాలీవుడ్ నుంచి టాలీవుడ్ దాకా ఈ కాంబినేషన్ చర్చనీయాంశంగా మారింది. అలాగే ఇటీవల 'పెద్ది' విడుదలైన వెంటనే ఆ చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానా, అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు కలయికపైనా చర్చ మొదలైంది. 'ఉప్పెన' విడుదల తర్వాతే మహేశ్ బాబుకి బుచ్చిబాబు సానా కథ చెప్పినట్టుగా అప్పట్లో చర్చ సాగింది. ఇప్పుడు మళ్లీ ఆ కలయిక తెరపైకొచ్చింది. ఈసారి కార్యరూపందాల్చే అవకాశాలే ఎక్కువని పరిశ్రమ వర్గాలు మాట్లాడుకుంటున్నాయి. అగ్ర కథానాయకులు ఈమధ్య కొత్త సినిమాలకు పచ్చజెండా ఊపడంలో ముందుంటున్నారు కానీ, అవి పూర్తి కావడమే ఆలస్యం అవుతోంది. ప్రభాస్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నారు.


# ఆసక్తికర కలయికలో ప్రియదర్శి సినిమా




ఆసక్తికరమైన కలయికలో సినిమాకి రంగం సిద్ధమైంది. ప్రియదర్శి కథానాయకుడిగా.. ప్రముఖ దర్శకుడు సుకుమార్, బన్నీ వాస్ నిర్మాణంలో ఓ సినిమా రూపొందనుంది. సుకుమార్ శిష్యుల్లో ఒకరు దర్శకత్వం వహించనున్నట్టు తెలుస్తోంది. వినూత్నమైన కథలతో ప్రయాణం చేస్తున్న కథానాయకుడు ప్రియదర్శి. సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాస్ వర్క్స్ సంస్థలూ కథలకు ప్రాధాన్యమిస్తూ సినిమాలు చేస్తున్నాయి. ఈ కలయికలో సినిమా ఖరారు కావడం సినీ ప్రేమికుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. త్వరలోనే ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయి.

## నా కంఫర్ట్ జోన్ దాటేలా చేసిన సినిమా

'హృదయమా.. వినవే హృదయమా.. ప్రాణమా.. నువు నా ప్రాణమా..' అనే పాటతో కుర్రకారుని అలరించి 'మేజర్' చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకుందీ కథానాయిక సయీ మంజ్రేకర్. వినోదాత్మక, ప్రేమకథా చిత్రాలతో అలరించిన ఈ భామ మొదటిసారిగా 'ఇకాయ్' అనే హారర్ చిత్రంతో సినీప్రియుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. 'నేను ఇప్పటి వరకు నటించిన చిత్రాలలో 'ఇకాయ్' అత్యంత సవాలుతో కూడిన చిత్రం. చిత్రీకరణ సమయంలో నా కంఫర్ట్ జోన్ దాటి నన్ను నేను ముందుకు నెట్టుకోవలసిన సందర్భాలు ఎదురయ్యాయి. కొన్ని సన్నివేశాలకు అవసరమైన భావోద్వేగాలు సహజంగా నటించవలసి వచ్చింది. కొన్నిసార్లు ఇబ్బంది కలిగించినప్పటికీ ఇలాంటి అనుభవాలే గొప్ప నటి అయ్యేందుకు సహాయపడతాయి. కొత్త పాత్రలలో నటించేటప్పుడు ఒక కథానాయికగా నన్ను నేను సవాలు చేసుకుంటూనే ఉంటాను. ఈ చిత్రంలో ప్రేక్షకులు నాలో పూర్తిగా భిన్నమైన కోణాన్ని చూస్తార'ని తెలిపింది కథానాయిక సయీ మంజ్రేకర్. బాలీవుడ్ కథానాయకుడు రాఘవ్ జుయల్, దర్శకుడు రాజ్ సింగ్ చౌదరి కలయికలో తెరకెక్కనున్న చిత్రం 'ఇకాయ్'. ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రారంభంలో విడుదలయ్యే అవకాశం ఉందని సినీవర్గాలు తెలిపాయి.



# కిరణ్ అబ్బవరం.. కొత్త ప్రయాణం



'క', 'కె-ర్యాంప్' చిత్రాలతో వరుస విజయాలందుకుని జోరుమీదున్నారు కథానాయకుడు కిరణ్ అబ్బవరం. ఈ జోష్‌లోనే ఇప్పుడాయన తొలిసారి మెగాఫోన్ అందుకున్నారు. ఆయన హీరోగా నటిస్తూ.. స్వయంగా తెరకెక్కించనున్న ఈ సినిమా శుక్రవారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో శ్రీకారం చుట్టుకుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర ప్రీలుక్‌ను విడుదల చేశారు. అందులో పల్లెటూరి కుర్రాడిలా వంట చేస్తున్నట్లుగా కిరణ్ కనిపించిన తీరు ఆకట్టుకుంది. ప్రేక్షకులు కోరుకునే అన్ని రకాల అంశాల్ని మేళవించి.. ఓ చక్కటి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లా ఈ సినిమాని ముస్తాబు చేస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఇది యువతరంతో పాటు కుటుంబ ప్రేక్షకులు మెచ్చే విధంగా ఉండనుందని.. శుక్రవారం నుంచే రెగ్యులర్ చిత్రీకరణ కొనసాగుతుందని స్పష్టత ఇచ్చాయి. ఇందులో కిరణ్‌కి జోడీగా దేవిక భట్ నటిస్తుండగా.. శరత్ కుమార్, సాయికుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: విశ్వాస్ డేనియల్.

# 'కాలా హిరణ్' సినిమాపై సల్మాన్ అభ్యంతరం




బాలీవుడ్ అగ్రహీరో సల్మాన్ ఖాన్ 'కాలా హిరణ్: ది బ్యాటిల్ ఫర్ లెగసీ' సినిమా విడుదలపై అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారానికి తన పేరు ఉపయోగించకపోయినా.. పోస్టర్లు, ప్రచార చిత్రాలు అన్నీ తన ఆహార్యం, హావభావాల్ని పోలి ఉన్నాయని దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం దీన్ని విచారించింది ధర్మాసనం. నటుడి ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కృష్ణ జింకల వేట కేసు ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారని, ఇది సల్మాన్ వ్యక్తిత్వ హక్కులకు భంగం కలిగిస్తుందని సల్మాన్ తరఫు న్యాయవాది వాదించారు. ఈ క్రమంలోనే ఆ చిత్ర నిర్మాతల వాదనను కోరుతూ నోటీసులు జారీ చేసింది ధర్మాసనం. తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేసింది.

# అలాంటి పాత్ర కోసమే నా ఎదురుచూపు - కీర్తి సురేశ్



కొత్తదనం నిండిన కథలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంటుంది కథానాయిక కీర్తి సురేశ్. ఆమె గతేడాది 'రివాల్వర్ రీటా', 'ఉప్పుకప్పురంబు' లాంటి చిత్రాలతో సందడి చేసినా.. అవి సినీప్రియుల్ని అంతగా ఆకట్టుకోలేదు. ప్రస్తుతం పలు భాషలలో వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్న ఈ తార 'మహానటి' లాంటి పాత్రలు కావాలని అంటోంది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి.. భవిష్యత్ పాత్రలు, 'మహానటి' చిత్రం గురించి గుర్తు చేసుకుంది. "'మహానటి' నా జీవితాన్నే మార్చేసిన సినిమా. కెరీర్ ప్రారంభంలోనే ప్రముఖ నటి సావిత్రి పాత్రను పోషించడానికి ఎంతో భయపడ్డాను. ఆ సమయంలో నేను సాధారణ పాత్ర చేయట్లేదని నాకు తెలుసు. కానీ ఈ చిత్రం నన్ను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టింది. ఇటీవలి కాలంలో నాకు మళ్లీ అలాంటి విజయం దక్కలేదు. ప్రస్తుతం నేను 'మహానటి' లాంటి శక్తిమంతమైన పాత్రల కోసమే ఎదురుచూస్తున్నా" అని తన మనసులోని మాటల్ని బయటపెట్టింది కీర్తి.

# జేమ్స్ బాండ్ మూవీ.. వాళ్లకు నన్ను భరించేశక్తి లేదులే!: స్పీల్‌బర్గ్




జేమ్స్ బాండ్ ఫ్రాంచైజీలో మూవీ చేయాలన్న ఆసక్తితో రెండుసార్లు ప్రయత్నించినా తనకు తిరస్కరణే ఎదురైందని ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు స్టీవెన్ స్పీల్‌బర్గ్ అన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. '007' చిత్రానికి దర్శకత్వం వహించకపోవడం వల్ల ఏమైనా బాధ ఉందా? అని విలేకరి ప్రశ్నించగా.. దానికి స్పీల్‌బర్గ్ సమాధానం ఇచ్చారు.

"అవును! బాండ్ చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం నాకు ఇవ్వకపోవడం బాధ కలిగించింది. 'జాస్' విజయం సాధించిన తర్వాత బాండ్ ఫ్రాంచైజీ మూవీ నిర్మాత కబ్బీ బ్రోకలీతో మాట్లాడాను. 'డాక్టర్ నో' సినిమా చూసినప్పటి నుంచే బాండ్ మూవీకి పనిచేయాలన్న నా ఆసక్తిని ఆయనకు తెలియజేశా. కానీ, ఎందుకో ఆయన నా దర్శకత్వం పట్ల ఆసక్తి చూపలేదు. అందుకు తగిన కారణం కూడా చెప్పలేదు. ఆ తర్వాత 'క్లోజ్ ఎన్‌కౌంటర్స్ ఆఫ్ ది థర్డ్ కైండ్' విడుదలయ్యాక నేను మరోసారి నా ఆసక్తిని ఆయన ముందు వ్యక్తపరిచాను"

"అదే సమయంలో 'మూన్‌రేకర్' చిత్రంలోని ఒక సన్నివేశం కోసం నా మూవీలోని ఐదు ఆడియో క్లిప్‌లను ఉపయోగించుకుంటానంటూ బ్రోకలీ నా అనుమతి కోరారు. తర్వాతి బాండ్ చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశమిస్తే, ఆ ఐదు ఆడియో క్లిప్‌లను వినియోగించుకునే అనుమతి ఇస్తానన్నాను. కానీ, ఆయన అంగీకరించలేదు. అయినప్పటికీ, నేను ఆ ఐదు ఆడియోలు ఇచ్చేశాను" అని స్పీల్‌బర్గ్ గుర్తుచేసుకున్నారు. అయితే, ఆ అవకాశం చేజారిపోవడం 'ఇండియానా జోన్స్' వంటి యాక్షన్ అడ్వెంచర్ ఫ్రాంఛైజీ చేయడానికి బాటలు పడ్డాయి. ఆ సిరీస్‌లో స్టీవెన్ స్పీల్‌బర్గ్ తీసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించాయి.

ఇప్పుడు బాండ్ సినిమా చేస్తారా అని అడగ్గా.. 'వాళ్లకు నన్ను భరించే సామర్థ్యం లేదు' అని స్పీల్‌బర్గ్ నవ్వుతూ బదులిచ్చారు. ప్రస్తుతం ఈ ఫ్రాంచైజీ అమెజాన్ MGM స్టూడియోస్ చేతిలో ఉంది. డ్యూన్ దర్శకుడు డెనిస్ విల్లెన్యువ్ బాండ్ చిత్రాన్ని డైరెక్ట్ చేయనున్నారు. డేనియల్ క్రెగ్ తర్వాత బాండ్ పాత్రను పోషించే నటుడి కోసం వెతుకుతున్నారు. అయితే, ఈ సారి బాండ్ పాత్రలో హీరోయిన్ నటిస్తారని హాలీవుడ్ టాక్. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. ఇక స్పీల్‌బర్గ్ తాజా చిత్రం 'డిస్‌క్లోజర్ డే' విడుదలకు సిద్ధమైంది.

# ద్వారకాతిరుమల దేవస్థాన చైర్మన్ ని పరామర్శించిన టిడిపి నాయకులు.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
జూన్ 13 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయించుకుని, ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ యస్.వి.సుధాకర్ ని శనివారం మైలవరంలోని ఆయన స్వగృహంలో ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకవల్లి బ్రహ్మయ్య ,శ్రీ సత్యసాయి సేవా సంస్థల కో-ఆర్డినేటర్ చెలికాని సోంబాబు పరామర్శించారు.

అనంతరం చైర్మన్ని కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పూర్వస్థితికి రావాలని, మళ్ళీ ప్రజాసేవలో యాథావిధిగా నిమగ్నం కావాలని వారు ఆకాంక్షించారు.



# మాచర్ల లో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం






జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 13;

2026 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. మాచర్ల పట్టణం లోని శ్రీశైలం రోడ్డు లో గల బీసీ హాస్టల్ లో మొక్కలు నాటటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్-3 మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, యూనిట్ ఇన్‌చార్జ్ శివశంకర్ నాయక్, 63వ బూత్ ఇన్‌చార్జ్ ఎస్కే జానీ బాషా, 95వ బూత్ ఇంచార్జ్ ఉప్పుతోళ్ల చెన్నకేశవులు, 53వ బూత్ ఇన్‌చార్జ్ దొడ్డా చంద్రశేఖర్(చందు), 82వ బూత్ ఇన్ఛార్జ్ నార్ల రాములు, 94వ బూత్ ఇన్‌చార్జ్ జ్యోతి అంజి, దాసరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మాచర్ల, సత్తెనపల్లి నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న శివారెడ్డి






జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, జూన్ 13;

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అమరావతి పార్టీ తరుపున నుండి మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాలకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరావతి పార్టీ అధిష్టానం కోరిక మేరకు తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలియజేశారు. తనను ఆయా స్థానాలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసిన అమరావతి పార్టీ గౌరవాధ్యక్షులు దేగల బాబు (జబర్దస్త్ బాబు) కి, అమరావతి పార్టీ వ్యవస్థాపకులు దేగల సైద రాజు కు కృతజ్ఞతలు శివారెడ్డి తెలియజేశారు.

# వెన్నుపోటు రెండేళ్లుసక్సెస్ నాయుడుపేటలో వైసీపీ శ్రేణులకు మాధవ రెడ్డి ధన్యవాదాలు

**ప్రతి గ్రామం నుంచి తరలివచ్చిన కార్యకర్తల ఐక్యతే విజయానికి మూలం - టౌన్ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కలికి మాధవ రెడ్డి**



నెల్లూరు, జూన్ 13, జన సముద్రం జిల్లా ప్రతినిధి.
ఉమ్మడి నెల్లూరు జిల్లా

నాయుడుపేటలో జరిగిన చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళ,నిరసన కార్యక్రమం ఘన విజయం సాధించిందని నాయుడుపేట టౌన్ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు కలికి మాధవ రెడ్డి స్పష్టం చేశారు. సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ నిరసనకు నాయుడుపేట నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, జగనన్న అభిమానులు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆయన పేర్కొన్నారు.

ఐక్యతే మన బలం అన్నారు

కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కలికి మాధవ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మీ అందరి ఐక్యత, పార్టీ పట్ల ఉన్న అంకితభావం, జగనన్న సిద్ధాంతాలపై ఉన్న నిబద్ధత వల్లే ఈ వెన్నుపోటు రెండేళ్లు నిరసన ఇంత ఘనంగా జరిగింది. మీ త్యాగం, మీ పోరాట పటిమకు నా జోహార్లు. అని ఆయన కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన అబద్ధపు హామీలను, ప్రజలకు చేసిన వెన్నుపోటును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలిచిందని మాధవ రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి ప్రజా సమస్యలపై ఇదే స్ఫూర్తితో, ఇదే ఐక్యతతో ప్రజల తరపున కలిసి ముందుకు వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా క్షేత్రంలో మరింత బలంగా పోరాడుదామని ఆయన పిలుపునిచ్చా రూ రూ.జగనన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి, పేద ప్రజలకు అండగా నిలవడానికి మనమంతా ఒకటిగా ఉందాం. మీ అందరి సహకారంతో వైసీపీ జెండా మరింత ఎత్తున ఎగరేస్తాం అని మాధవ రెడ్డి దృఢంగా ప్రకటించారు.

# అంకమ్మ-మారెమ్మ బోనాలకు విచ్చేయుచున్న మంత్రి మండిపల్లి



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 13

దిన్నెపాడు గ్రామం వడ్డేపల్లి లో వెలసిన అంకమ్మ-మారెమ్మ లకు బోనాలు పడుతున్న శుభ సందర్భంగా.. టిడిపి కార్యకర్త బత్తిన సుబ్బరాజు ఆహ్వానం మేరకు... ఉదయం 8:00 గంటలకు బోనాల విందులో పాల్గొననున్నరాష్ట్ర రవాణా యువజన క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదన్మోహన్ కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని ఎర్కొన్నాడు

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కల్వకుర్తి మున్సిపాలిటీ 14 వ వార్డు కౌన్సిలర్ భవాండ్ల మంజుల మధు

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జూన్ 13

ఇంద్రానగర్ కాలనీకి చెందిన మున్సిపల్ లో విధులు నిర్వహిస్తున్న కొప్పు లక్ష్మయ్య గారు గురువారం నాడు అనారోగ్యంతో మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకొని 14 వ వార్డు కౌన్సిలర్ భవాండ్ల మంజుల మధు గారు వారి కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో లక్ష్మయ్య గారి సేవలు మరువలేనివి వారు చనిపోవడం కల్వకుర్తి మున్సిపల్ కి తీరనిలోటు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను వారి కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అంద చేశారు





ఈ కార్యక్రమంలో భవాండ్ల మంజుల మధు గారు, గోరటి శివశంకర్, బండారి శ్రీనివాసులు, నేరటి శేఖర్, నారకట్ల శీను యాదవ్, షాంపూరి చెన్నకేశవులు, మణికంఠ, కాలనీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మనబడి - మన బాధ్యత వల్బాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమం

## విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి పరిశుభ్రత అవసరం






ఎల్కతుర్తి, జూన్ 13,(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "మనబడి - మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా వల్బాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శనివారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను శుభ్రపరిచి, విద్యార్థులకు పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పాఠశాల ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు పరిశుభ్రత ఎంతో అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు విద్యాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

పాఠశాలల అభివృద్ధి సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని, ప్రభుత్వ విద్యాసంస్థలను మరింత బలోపేతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛత, విద్యా అభివృద్ధి లక్ష్యాలను గ్రామస్థాయిలో అమలు చేయడంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆడెపు శ్రీవర్ధన్, కొడం రమేష్, తంగెళ్ల శ్రీనివాస్ (బూత్ అధ్యక్షుడు), అంబాల అనిల్ కుమార్ (ఉపసర్పంచ్) పోతిరెడ్డి బాబు, సంగెం కుమారస్వామి, అంబాల స్వామి, చిర్ర అశోక్, చంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ వనవిహార్‌లో అగ్నిప్రమాదం.. వన సంపదకు నష్టం

## పార్క్‌లో ప్రమాదానికి కరణం నిర్లక్ష్యమా? గుర్తుతెలియని వ్యక్తులా?







ఎల్కతుర్తి, జూన్ 13,(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కాకతీయ వనవిహార్ (అర్బన్ పార్క్)లో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కెనాల్‌ను ఆనుకుని ఉన్న ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు సమాచారం. దీంతో మంటలు వేగంగా వ్యాపించి జామాయిల్ తోటతో పాటు ఇతర ప్రాంతాలకు విస్తరించాయి. సమాచారం అందుకున్న పార్క్ సిబ్బంది వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు.

అయితే మంటలు చెలరేగిన ప్రాంతానికి ఫైర్ ఇంజన్ చేరుకునే మార్గం లేకపోవడంతో అగ్నిమాపక చర్యలకు ఆటంకం ఏర్పడింది. దీంతో మంటలు మరింత విస్తరించి వన సంపదకు నష్టం కలిగించాయి. సుమారు 86 ఎకరాల్లో విస్తరించి ఉన్న కాకతీయ వనవిహార్‌లో కంకవనం, జామాయిల్ తోట, నక్షత్ర వనం, రాశివనం, నవగ్రహ వనం, వివిధ రకాల ఔషధ మొక్కలు ఉన్నాయి. ఈ పార్కును ప్రభుత్వం సుమారు రూ. 6 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసింది.

అగ్నిప్రమాదం కారణంగా విలువైన కలప, కంకవనం మరియు ఇతర వృక్ష సంపద దగ్ధమైనట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. అటవీ, అగ్నిమాపక శాఖల సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు.

# పేదలకు పెన్షన్లు పంపిణీ చేసిన నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుబహాన్

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 13:

ఒంటిమిట్ట మండల పరిధిలోని మలకాటుపల్లి క్రాస్ వద్దగల నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ ఆధ్వర్యంలో మదరసా నందు ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుబహాన్ శనివారం పేదలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ కడప, ఒంటిమిట్ట, నందలూరు, సిద్ధవటం మండలాలు, ఇతర ప్రాంతాల నుండి ఇమాములు, మౌజాములకు, నిరుపేదలకు ప్రతి నెల ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ సె ఉన్నామని అన్నారు. వీటితోపాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. విశ్వంలో దైవం అనేది ఒకటేనని, వివిధ రకాల పేర్లతో ఆయా మతాలకు అనుగుణంగా దేవుడిని ప్రార్థిస్తారని తెలిపారు. కులాలు, మతాలు అనేటువంటివి వ్యక్తిగతంగా సంబంధించినవి మాత్రమేనని మానవుల అంతా ఒక్కటేనని అన్నారు.





తన ప్రాణం ఉ న్నంతవరకు పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటామని తెలిపారు. విశ్వంలో ఎంతోమంది ధనికులు ఉన్నారని, వారికి ఉన్న దానిలో కొంత మాత్రమైనా పేదలకు సహాయం చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. తాము చేసిన పాప పుణ్య కార్యాలు మాత్రమే తమ వెంట వస్తాయని, తాము చేసిన పుణ్యము ఎక్కడికి పోదని పోదని అన్నారు.

# ద్వారకాతిరుమలలో హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి కసరత్తు.

## స్థల పరిశీలన చేసిన కూటమి నాయకులు.

జనసముద్రం న్యూస్ ,జూన్ 13
ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమలలో హిందూ స్మశాన వాటికను ఆధునీకరించి, మెరుగైన వసతులు కల్పించేందుకు కూటమి నాయకులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆదేశాల మేరకు, శనివారం ద్వారకాతిరుమలలోని స్మశాన వాటిక స్థలాన్ని కూటమి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల వినియోగం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు , వసతుల కల్పనపై నాయకులు చర్చించారు. స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడడమే లక్ష్యమని వారు పేర్కొన్నారు. కూటమి పార్టీల సమన్వయంతో ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, గోపాలపురం నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, ద్వారకాతిరుమల మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మటపర్తి రూపేష్ కుమార్, ద్వారకాతిరుమల జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు, ద్వారకాతిరుమల బీజేపీ పట్టణ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు,
ద్వారకాతిరుమల గ్రామ టీడీపీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 15 న జరిగే జిల్లా స్థాయి భారీ బహిరంగ సభకు తరలిరండి..!

- జగన్ రెడ్డి మనస్తత్వాన్ని ప్రజలు నమ్మరు..!
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 13;

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం" పేరిట పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఈ నెల 15వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు కూటమి పార్టీల శ్రేణులు తరలిరావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.., ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చి ప్రజలకు భరోసా, నమ్మకాన్ని కలిగిస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా పల్నాడు జిల్లాలోని శాసన సభ్యులు, ఎంపీ, ఇంచార్జ్ మంత్రి వర్యులు సమక్షంలో జరిగే ఈ సభకు ప్రజలు, కూటమి పార్టీలైన టీడీపీ,జనసేన, బీజేపీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఇచ్చిన హామీలకు మించి ప్రజలకు మంచి చేస్తుంటే.., జగన్


జూలకంటి బ్రహ్మానందరెడ్డి,
మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు.

రెడ్డికి నిద్రపట్టక నిరసల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఐదేళ్ల వైసీపీ పాలన చూసిన ప్రజలు జీవితంలో జగన్ రెడ్డిలాంటి సైకోకు ఓటు వేయొద్దని నిర్ణయించుకున్నారని, ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా..మీ పప్పులు ఉడకవని ఎద్దేవా చేశారు.

# విజయపురి సౌత్‌లో డోనర్ డే సందర్భంగా ప్రత్యేక రక్తదాన శిబిరం




జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 13

విజయపురి సౌత్‌లో డాక్టర్ జి. మహేష్ వైద్య అధికారికి ఆధ్వర్యంలో డోనర్ డే సందర్భంగా ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఎన్. శ్రవణ నాయక్ మరియు డాక్టర్ ఆర్. దత్త శ్రీ గైనకాలజిస్ట్ గారు ప్రసంగించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది కూడా పాల్గొన్నారు.

**ప్రసంగంలో వైద్యులు ప్రధానంగా ఈ విషయాలను ఉద్ఘాటించారు:**

రక్తదానం ఒక అత్యంత పవిత్రమైన సేవ అని, అత్యవసర పరిస్థితుల్లో ఒక యూనిట్ రక్తం ఇచ్చినట్లైతే అది ఒక ప్రాణాన్ని కాపాడగలదని చెప్పారు.

ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయగలరని సూచిస్తూ, దాని వలన శరీరంలో కొత్త రక్తకణాలు ఏర్పడి ఆరోగ్యంతో పాటు శరీర శక్తి మెరుగవుతాయని తెలిపారు.

రక్తదానం ద్వారా వ్యక్తిగతంగా మరియు సమాజంగా గొప్ప సేవ జరిగేలా సాగుతుందని, ఒకరి జీవితం నిలబడడంతో ఒక కుటుంబానికి ఆనందం కలిగే దిశగా ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుందని చెప్పారు.

కార్యక్రమం సమయంలో రక్తదాతల గురించి అవగాహన పెంపొందించేందుకు సమాచారం పంపిణీ చేశారు మరియు రక్తదానానికి ప్రేరేపించే వారితో సంప్రదింపులు జరిపారు. కార్యక్రమం హాస్పిటల్ సిబ్బంది మరియు స్థానిక ప్రజల పాత్రతో విజయవంతంగా ముగిసింది.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా.

- బూత్ ఇన్చార్జిలా నియామకంపై కోనేటి సుమన్ దృష్టి.
- మండల వారిగా సమావేశాలు.

నెల్లూరు, జూన్ 13, జన సముద్రం జిల్లా ప్రతినిధి

పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలకు ఎక్కడ తూట్లు పడకుండా చూడడమే లక్ష్యంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కుమారుడు, నారాయణ మనం జెడ్పిటిసి సభ్యుడు కోనేటి సుమన్ అడుగులు వేస్తున్నారు ముఖ్యంగా బూత్ లెవల్ ఇన్చార్జిల నియామకం కు సంబంధించి కోనేటి సుమన్ కు టిడిపి అధిష్టానం ప్రత్యేక బాధ్యతలు ఇచ్చిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో నియోజవర్గ పరిధిలోని 279 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి నియోజవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో రెండు లక్షల పదహారువేల మంది ఓటర్లు ఉన్నారు ఈ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి టిడిపి తరఫున బూత్ ఇన్చార్జిలను నియమించే ప్రక్రియ పూర్తిగా కోనేటి సుమన్ కు అధిష్టానం అనూహ్యంగా అప్పగించింది నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో స్థానిక నాయకత్వం అభిప్రాయాలు, సూచనలు సలహాలతో బూత్ ఇన్చార్జిల నియామకం చేసేందుకు సుమన్ అప్పుడే ప్రక్రియ మొదలు పెట్టారని సమాచారం ఒకటి రెండు మండలాల్లో ఎక్కువగా వైసిపి మద్దతుదారులకే కొన్ని విషయాల్లో న్యాయం జరిగిందనే ఆవేదన టిడిపి వర్గాల్లో తారస్థాయిలో వినిపిస్తోంది అటువంటి అవకాశాలు ఈ బూత్



ఇన్చార్జిలా నియామకంలో జరగకుండా ఉండేందుకు క్షేత్ర స్థాయి నుంచి ఇన్ పుట్ తీసుకునే ప్రక్రియ కూడా మొదలైందని అధికార పార్టీ వర్గాల్లో సమాచారం ఉంది తనకు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకులతో పరిచయాలు ఉన్నాయి ఈ నేపథ్యంలో ఎవరికి ఏ రకంగా గుర్తింపు ఇవ్వాలో తనకు బాగా తెలుసునని, బూత్ ఇన్చార్జిల నియామకం కూడా అంత సులువైన పని కాదని, అన్ని కోణాల్లో ఆలోచించి నియామకం ఉంటుందని కూడా ఇప్పటికే సుమన్ చెప్పుకుంటూ వస్తున్నారు మరో మూడు రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో సుమన్ పర్యటిస్తారని కూడా సమాచారం.

# త్రిబుల్ ఐటి లో సీట్లు సాధించిన పవన్ కుమార్,వెంకట దివ్య.

## త్రిబుల్ ఐటి లో సీట్లు సాధించిన పుల్లల చెరువు హైస్కూలు విద్యార్థులు.





పుల్లల చెరువు,జూన్ 14 (జనసముద్రం న్యూస్).

మండల కేంద్రమైన పుల్లల చేరువులోని పిఎంశ్రీ జిల్లాపరిషత్ పాఠశాలలో పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించిన ఇరువురు విద్యార్థులు నూజివీడు త్రిబుల్ ఐటి క్యాంపాస్ కు ఎంపికయ్యారు.పుల్లల చెరువు పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవతరగతి లో,అదే గ్రామానికి చెందిన తక్కెళ్ల. పవనకుమార్ 585మార్కులు,కె.వెంకట దివ్య 583 మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. వీరిరువురు నూజివీడు త్రిబుల్ ఐటి లో సీట్లు సాధించారు,

త్రిబుల్ ఐటి లో సీట్లు సాధించి,పాఠశాలకు,పుల్లల చెరువు గ్రామానికి గుర్తింపు,మంచి పేరు తెచ్చిన విద్యార్థులు టి.పవన్ కుమార్,కె.వెంకట దివ్య ను అభినందించారు.

# ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారికి

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనంతగిరి జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి

అనంతగిరి జనసముద్రం న్యూస్:జూన్ 14

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా రూరల్ అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు గారి జన్మదిన సందర్భంగా అనంతగిరి జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పంచకర్ల రమేష్ బాబు గారు గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయన మరిన్ని సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

అనంతరం అనంతగిరి మండలానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యా మరియు వైద్య సదుపాయాల మెరుగుదల, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాల పెంపు వంటి



అంశాలపై వివరంగా చర్చించారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అనంతగిరి మండల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంపై ప్రభుత్వం దృష్టి సారించేలా కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు హామీ ఇచ్చినట్లు చిట్టం మురళి తెలిపారు. ప్రజల సంక్షేమం మరియు ప్రాంత అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా నిలుస్తూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నారని చిట్టం మురళి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో కూడా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు అప్పలరాజు బొంజో బాబు చిన్న తదితరులు పాల్గొన్నారు. వారు కూడా ఎమ్మెల్యేకు పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతగిరి మండల ప్రజల తరఫున ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల అభివృద్ధికి మీ సహకారం కొనసాగాలని కోరారు.

# గోవింద నామస్మరణతో పులకించిన ద్వారకాతిరుమల క్షేత్రం.

## నూతన క్యూ లైన్లతో సులభతరమైన దర్శనాలు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
జూన్ 13 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది.

స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే క్షేత్ర పరిసరాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి. భక్తుల రద్దీ కారణంగా తూర్పు రాజగోపురం, అనివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్‌లు కిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ప్రసాదం కౌంటర్లు, కళ్యాణ కట్ట , ఉచిత ప్రసాద వితరణ కేంద్రాల వద్ద భక్తుల రద్దీ పెరిగింది.

వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనం కల్పించారు. స్థానికులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. నూతన క్యూ కాంప్లెక్స్ లో వేచి ఉన్న భక్తులకు ,సిబ్బంది ఎప్పటికప్పుడు త్రాగునీరు, వడ జావా అందజేశారు.నిత్య అన్నదాన పథకంలో


క్యూ కాంప్లెక్స్ లో క్యూ లైన్లో వేచి ఉన్న భక్తులు.

వేలాదిమంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయంలో జరిగిన శ్రీవారి నిత్య కల్యాణంలో 97 జంటలు పాల్గొన్నారు.

ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి. త్రినాథరావు అన్ని విభాగాల పర్యవేక్షించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా సిబ్బందికి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.భక్తుల రద్దీని దృష్టిలో


క్యూ కాంప్లెక్స్ లో వేచి ఉన్న భక్తులకు వడ జవ అందజేస్తున్న సేవకులు.

ఉంచుకుని ఆలయ అధికారులు క్యూ లైన్ల వ్యవస్థలో చేపట్టిన మార్పులు సత్ఫలితాలను ఇస్తున్నాయి. క్యూ లైన్ల మార్పు కారణంగా భక్తులకు స్వామివారి దర్శనం ఎంతో సులభతరమైంది. దీనివల్ల గంటల తరబడి వేచి చూడాల్సిన ఇబ్బందులు తప్పాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఒత్తిడిని జయించే దివ్య ఔషధం యోగా







- ఆరోగ్యవంతమైన జీవనశైలికి యోగ ఉత్తమ మార్గం
- ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
-.ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో థీమాటిక్ సామూహిక యోగా కార్యక్రమానికి విశేష స్పందన

నెల్లూరు, జూన్ 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళనలను అధిగమించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా అత్యుత్తమ సాధనమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. మన జీవనశైలిని ఆరోగ్యవంతంగా, సమతుల్యంగా తీర్చిదిద్దే గొప్ప జీవన విధానం యోగ అని ఆయన అన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21)ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించిన థీమాటిక్ సామూహిక యోగా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, నగర మేయర్ సుజాతతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

అనంతరం యోగా గురువు సలీనా పర్యవేక్షణలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మేయర్, వివిధ శాఖల అధికారులు, యోగా సాధకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహికంగా యోగాసనాలు ఆచరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమన్వయాన్ని పెంపొందించే సమగ్ర ఆరోగ్య సాధనమని తెలిపారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న డయాబెటిస్, రక్తపోటు, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

ప్రతిరోజూ కొద్దిసేపు యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని చెప్పారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు యోగాను అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సొంతం చేసుకోవచ్చని సూచించారు.

యోగాను ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర-2026 కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెన్షియల్ అసోసియేషన్ల సహకారంతో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసరాజు, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎస్.కె. హజర్ అలీ, డీఎస్డీఓ జసీమ్, పలువురు జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, యోగా సాధకులు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో మహా అన్నప్రసాదం

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
కారంపూడి, జూన్ 13;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో శనివారం దాతలుగా కీర్తిశేషులు మైలవరపు కోటేశ్వరరావు ధర్మపత్ని రామ సుబ్బులు జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు పిడబ్ల్యూడి కాలనీ వెలుగూరి శ్రీనివాసరావు ధర్మపత్ని సుశీల మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు. వెలుగూరి పవన్ మాట్లాడుతూ అన్న ప్రసాద భోజనాలకార్యక్రమం చాలా మంచి సేవా కార్యక్రమము అని అన్నం పరబ్రహ్మ స్వరూపం ప్రతి ఒక్కరు కూడా స్పందించి ఇటువంటి కార్యక్రమాలు ముందుకు నడిపించాలని కొనియాడారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చింతల శారద, పల్లా పద్మ, గుండా మహేశ్వరి, ఆతుకూరి అంజని, కోట వరలక్ష్మి, గుండా ప్రసన్న, సముద్రాల పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి పి.పి. చావడి మటన్ మార్కెట్ కేంద్రంగా జరుగుతున్న కుళ్లిన మేక, గొర్రె తలలు, కాళ్ల సరఫరా ఉదంతంపై వార్తా కథనం,

## తిరుపతిలో కలకలం, చెన్నై, హైదరాబాద్ నుంచి 'కుళ్లిన తలకాయ మాంసం' దిగుమతి,ప్రముఖ మెస్‌లకు సరఫరా!

**నెల్లూరు, జూన్ 13, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో మరోసారి నకిలీ, నిల్వ ఉంచిన మాంసం కలకలం రేపింది. నగరంలోని ప్రముఖ 'పి.పి. చావడి మటన్ మార్కెట్' వేదికగా పెద్ద ఎత్తున సాగుతున్న కుళ్లిన మాంసం నెట్‌వర్క్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు రట్టు చేశారు. చెన్నై, హైదరాబాద్ మహానగరాల్లో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన, పాచిపోయిన మేక, గొర్రె తలలు, కాళ్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి తిరుపతికి తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

సుమారు 1000 కిలోల (ఒక టన్ను) బరువున్న ఈ పాచిపోయిన, కుళ్లుబట్టి తీవ్ర దుర్వాసన వస్తున్న మాంసాన్ని నగరంలోని పలు హోటళ్లు, మెస్‌లకు సరఫరా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ముఖ్యంగా నగరంలో నిత్యం వందలాది మంది భోజనం చేసే హాని మెస్, రేవతి మెస్, నాయుడు మెస్ వంటి ప్రముఖ తిండి కేంద్రాలకు ఈ నాసిరకం, ప్రమాదకరమైన తలకాయ మాంసం, పాయా (కాళ్లు) సరఫరా అవుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.



చెన్నై, హైదరాబాద్ లింకులు.. ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు మెట్రో నగరాల్లో విక్రయించకుండా నిల్వ ఉంచిన వ్యర్థాలను, గడువు ముగిసిన మాంసాన్ని రసాయనాలు చల్లి తిరుపతి మార్కెట్‌కు తరలిస్తున్నట్లు అధికారులకు పక్కా సమాచారం అందింది. దీనిపై రంగంలోకి దిగిన మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు పి.పి. చావడి మార్కెట్‌తో పాటు సదరు హోటళ్ల స్టోరేజ్ రూముల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో ఫ్రీజర్లలో ఎటువంటి లేబుళ్లు, తయారీ తేదీలు లేకుండా కుళ్లిపోయి, రంగు మారిన స్థితిలో ఉన్న తలలు, కాళ్లను స్వాధీనం చేసుకున్నారు. అధికారులు ఈ నమూనాలను సేకరించి తదుపరి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులకు భారీ జరిమానాలు విధించడంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం ఇటువంటి కుళ్లిన, బ్యాక్టీరియా (సాల్మోనెల్లా, ఈ-కోలి) చేరిన మాంసాన్ని తినడం వల్ల తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, గ్యాస్ట్రోఎంటరైటిస్ వంటి జీర్ణకోశ వ్యాధులు వస్తాయని, ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు.

ఈ నేపథ్యంలో నగర ప్రజలు, పర్యాటకులు హోటళ్లలో తలకాయ కూర, పాయా సూప్ వంటి వంటకాలకు దూరంగా ఉండాలని, నమ్మకమైన ప్రదేశాల్లో స్వయంగా చూసి కొనుగోలు చేసుకోవడమేసురక్షితమనిఅధికారులుసూచిస్తున్నారు.

## యోగాసనాలు చేయిస్తున్న శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 13:**

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శ్రీ రామకృష్ణ సేవాసమితి పల్నాడు జిల్లా మాచర్ల వారి ఆధ్వర్యంలో 07.06. 2026 నుండి ఇంటర్నేషనల్ యోగా డే 21.0 6.26 వరకు ప్రతిరోజు ఉదయం 6.30 నుండి 7.30 గంటలవరకు మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. పూజ్యులు, పెద్దలు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క స్ఫూర్తితో మరియు పూజ్యులు, పెద్దలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క స్ఫూర్తితో యోగా కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. యోగా వలన శారీరిక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడి మహానుభావులు కలలు కన్నా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా రూపుదిద్దుకుంటుందని, కావున ప్రతి ఒక్కరు యోగాచేసి ప్రతి ఒక్కరికి అందించి అందరూ ఆరోగ్యవంతులుగా జీవించాలని గోవింద రెడ్డి పిలుపునిచ్చారు. యోగ కార్యక్రమాన్ని స్వయంగా శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు



గోవిందరెడ్డి ఒక గురువుగా అందరికీ మార్గదర్శకులుగా అతనే చేయిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. గత సంవత్సరం కూడా కొన్ని వందల మందికి యోగా మ్యాట్లు అందజేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారు. మానవసేవయే, మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో ఈ విధముగా యోగాంధ్ర కార్యక్రమంలో స్వయంగా పాల్గొని అందరు చేత యోగాసనాలు , ప్రాణాయామం మరియు ధ్యానం కూడా చేయిస్తూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కన్న కలలను



నిజం చేసేందుకు పోరాటం చేస్తున్న గోవిందరెడ్డి సేవలుప్రశంసనీయమనిపలువురుఅభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కండ్లకుంట అంగన్వాడీ టీచర్ చెన్నుపల్లి రుక్మిణి, శ్రీనివాస్ ఆచారి, కళ్యాణి, రిటైర్డ్ ఉపాధ్యాయులు ముత్యాల పాపి రెడ్డి, అందుగల చంద్రయ్య, ఎర్రబోతుల నాగ శంకర్ రెడ్డి, సైదమ్మ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గంట్రకోట శివశంకర వరప్రసాద్, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి రూపు రేఖలు మారుస్తున్న

**- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.**
**- అమిలినేనికి ఆగ్రామస్థులు అభినందించారు.**

**కుందుర్పి జూన్ 13, జనసముద్రం న్యూస్ :**

కుందుర్పి ప్రభుత్వం ఆసుపత్రిని అభివృద్ధి చేయాలనే లక్ష్య చిత్తశుద్ధితో రూపురేఖలు మార్చేలా కృషిచేయడం చాలా గర్వంగా ఉందని కుందుర్పి గ్రామస్తులు అన్నారు .

మండల కేంద్రమైన కుందుర్పిలో వెలసిన ప్రభుత్వ ఆసుపత్రి ,పి,హెచ్,సి, అనేక దశబ్దాలుగా అభిరుద్ధికి నోచుకోకుండాబూ దినస్థితిలో కళాహీనంగా ఉండి పోయిన విషయం పాఠకులకు విదితమే.

ఈక్రమంలోనే శుక్రవారం కుందుర్పి ప్రభుత్వ ఆసుపత్రిని పిహెచ్సిని అద్భుతంగా తీర్చిదిద్దాలని



సంకల్పించారు, తద్వారా ఆ ఆసుపత్రిని ఒక ఆహ్లదకరమైన వాతావరణం తీసుకోరావాలి అని అనుకొన్నారు. అనుకొన్నది వెను వెంటనే ఆసుపత్రి ప్రహరిరును నూతన ఎర్రటి మట్టిని పలు టిప్పర్లు, హిటాఛిలతో మట్టిని తరలించి ఆసుపత్రిలో నూతన శోభను సంతరించుకొనేలా చదును చేసేసారు.. ఫలితంగా మండలకేంద్రమైన కుందుర్పి గ్రామ



ప్రజలు కొన్ని సంవత్సరాల తర్వాత మా ఆసుపత్రికి కళ్యాణ దుర్గం శాసనసభ్యులు, అమిలినేని సురేంద్రబాబు చొరవతోనే మహర్ధశ పట్టుకొందని, ఆయన సేవా కృషిని అభినందించి, గ్రామ ప్రజలు మాగ్రామ ఆసుపత్రిని అభివృద్ధి చేసేలా పెద్ద పీఠ వేయడం చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ సహకారం తో ఈనెల 15 నుండి 27 వరకు జరుగనున్న ఉచిత ధార్మిక పరిష్కారాల శిబిరం

## పాల్గొననున్న శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ మరియు శ్రీ నాగభూషణ శాస్త్రి గారి శిష్య బృందం

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా, జూన్ 13 ;**

ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి వల్ల మానవులు ఎన్నో రకాల శారీరక, మానసిక అనారోగ్యాలతో, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని మనకు తెలిసిందే. మరి ఈ సమస్యలకు ఒక అద్భుతమైన పరిష్కారాలను అందిస్తుంది శ్రీ ధాత్రే నమః ట్రస్ట్. దివంగత ప్రముఖ విద్యావేత్త, వై.ఆర్.యస్ హైస్కూల్ (పల్నాడు జిల్లా, రెంటచింతల గ్రామం) హెడ్‌మాస్టర్ కీ.శే. శ్రీ నాగభూషణ శాస్త్రి ఆశయాల స్ఫూర్తితో, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ సహకారంతో జూన్ 15 నుండి 27 వ తేదీ వరకు ఉచితధార్మిక పరిష్కారాల శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. నాగభూషణ శాస్త్రి కుమారుడు మరియు బ్రహ్మాచారి అయిన డాక్టర్ బ్రహ్మశ్రీ కంభంపాటి చెన్నకేశవ శాస్త్రి సుదీర్ఘకాలం పాటు వేదాధ్యయనము చేశారు. వేదమంత్రాలలో నిగూఢంగా నిక్షిప్తమై ఉన్న విషయాల ద్వారా మానవాళి ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలకు వైధిక ధార్మిక పద్ధతులలో అద్భుతమైన పరిష్కారాలను ఆయన కనుగొన్నారు. ఈ శిబిరంలో దాదాపు 80 రకాల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలకు ఉచితంగా ధార్మిక



పరిష్కారాలు చూపించబడతాయి.

ముఖ్యమైన వివరాలు

తేదీలు: జూన్ 15 (సోమవారం) నుండి జూన్ 27 (శనివారం) వరకు.

స్థలం: శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం, పాలువాయి జంక్షన్(పల్నాడు జిల్లా).

శిబిరం జరిగే సమయం : ప్రతిరోజు ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 12గం.ల వరకు.

గమనిక - పేర్లు నమోదు

శిబిరం ప్రారంభ రోజైన నుండే. 15-06-2026 (సోమవారం) ఉదయం 9:00 గంటలకు ప్రారంభోత్సవం మరియు పేర్లు నమోదు కార్యక్రమం ఉంటుంది. కావున లబ్ధిదారులు మొదటి రోజే తమ పేర్లు నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత రోజుల నుండి ఉదయం 8 గంటలకే శిబిరం ప్రారంభమవుతుంది.

గ్రామ ప్రజలకు నిర్వాహకుల పిలుపు: ఇది పూర్తిగా ఉచితంగా నిర్వహించబడుతున్న సేవా శిబిరం. కావున పాలువాయి జంక్షన్ మరియు చుట్టుపక్కల గ్రామాల్లో ఉండే ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, మీకున్న దీర్ఘకాలిక సమస్యల బాధల నుండి విముక్తి పొందాలని శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ మరియు శ్రీ నాగభూషణశాస్త్రి శిష్య బృందం భక్తితో ప్రజలను కోరుతోంది. మరిన్ని వివరాలకు.. శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ మరియు నాగభూషణశాస్త్రి శిష్య బృందం, పాలువాయి జంక్షన్. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు.. యర్రెద్దు ప్రసాద రెడ్డి - 90144 10447, గుండా రామమూర్తి - 99891 57109.

## రవ్వవరం గ్రామంలో స్వైర విహారం చేసిన పిచ్చి కుక్క

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూన్ 13;**

పల్నాడు జిల్లా రవ్వవరం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున 4గం.ల 50 ని.లకు 8 గేదెలను కరిసి వెళ్ళటం జరిగింది. ప్రజలు అప్రమత్తం కావడంతో పిచ్చికుక్క పారిపోయి మళ్లీ తిరిగి ఉదయం 8:30 ని.ల సమయంలో మళ్లీ వచ్చి గేదెల మీద అటాక్ చేయడంతో పిచ్చికుక్కని చంపివేయడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రి వారికి ఫోను చేసినా స్పందించలేదని, ఇక చేసేది లేక ప్రైవేట్ డాక్టర్లతో గేదెలకు వాటి యజమానులు వైద్యం చేయించుకొంటున్నారు.



## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైకాపా ధర్నాలు: ఏపూరి దాలయ్య ఫైర్.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 13 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో, జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లేనిపోని డ్రామాలాడుతున్నారని రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ, జడ్పిటిసి ఏపూరి దాలయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మీడియాతో మాట్లాడిన దాలయ్య, "గత ఎన్నికల్లో ప్రజల నుంచి తిరస్కరణకు గురైన వైకాపా నాయకులు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలడం సిగ్గుచేటు" అని ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా శుక్రవారం నల్లజర్లలో మాజీ హోం మంత్రి మరియు ఆ పార్టీ నాయకులు చేపట్టిన ధర్నాలను ఆయన 'హేయమైన చర్య'గా అభివర్ణించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన వైకాపాకు, ఇప్పుడు నిరసనలు తెలిపే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు.

గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పాలనపై ఏపూరి దాలయ్య ప్రశంసల జల్లు కురిపించారు. "ఏ నియోజకవర్గంలో లేని విధంగా గోపాలపురంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవడంలో మన నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఇది మా ఎమ్మెల్యే నిబద్ధతకు నిదర్శనం" అని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుకి నియోజకవర్గ ప్రజల పూర్తి మద్దతు ఉందని, వైకాపా ఎన్ని కుట్రలు చేసినా, మాయమాటలు చెప్పినా జనం నమ్మే స్థితిలో లేరని దాలయ్య తేల్చిచెప్పారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధిని మంత్రంగా చేసుకుని ముందుకు సాగుతోందని, వైకాపా నేతలు ఇప్పటికైనా బాధ్యతాయుతంగా మాట్లాడాలని ఆయన హెచ్చరించారు.

## వెంకన్న దర్శనానికి బారులు తీరిన భక్తకోటి.



**- తండోపతండాలుగా భక్తజనం**
**- భక్తులకు భారీ అన్నసమారాధన**
**- వేంకటేశ్వరుని దర్శించుకునేందుకు మండపంలో బారులు తీరిన భక్తులు**
**- సర్వాలంకార భూషితులై భక్తులకు దర్శనమిచ్చిన ఉత్సవ మూర్తులు**

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం ప్రతినిధి. సుబ్రమణ్యం..జూన్.13.**

మండలంలోని డోకిపర్రు మహా క్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తుల సందడి వేలాదిగా అత్యధికమై బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తిప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలన్ను వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

## ఉచిత నేత్ర వైద్య పరీక్షలు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గ ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జూన్.13.**

మండలంలోని మామిడికోళ్ల శివారు పెసరమిల్లిలో గుడ్లవల్లేరు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారిచే శనివారం ఉచిత నేత్ర వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సీఈసీ అనుమకొండ దుర్గాభవాని వైద్య బందంచే ఉచిత కంటి వైద్య పరీక్షలను వందలాది మందికి నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాగ్యరాజు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## పొగాకు రైతులను తక్షణమే ఆదుకోవాలి.

**- రాష్ట్ర ప్రభుత్వాలు 500 కోట్లు కేటాయించాలి.**
**- కైపు వెంకటకృష్ణారెడ్డి.**

**దర్శి జూన్ 13 ,జన సముద్రం :**

పొదిలి పొగాకు క్లస్టర్ పరిధిలో ఉన్న దర్శి నియోజకవర్గంలోని దర్శి దొనకొండ కురిచేడు మండలాల పొగాకు రైతులతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరి ఉద్యోగుల చైర్మన్ దర్శి నియోజకవర్గ ఇన్చార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి పొదిలి పొగాకు బోర్డు వద్ద సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి పొగాకు బోర్డు సూపర్వైజర్ తో మాట్లాడిన ఆయన ప్రస్తుతం పొగకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వేల విధానం ధరల పరిస్థితిపై చర్చించారు. నేడు పొగాకు వేలంలో కేజీ ధర గరిష్టంగా 248, కనిష్టంగా 212 మాత్రమే పలకడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు ఖర్చులు భారీగా పెరిగిన నేపథంలో ఇతరులు రైతులకు తీవ్ర నష్టాలు మిగిలిస్తాయని పేర్కొన్నారు. పొగాకు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆత్మహత్యలు శరణ్యం అన్నారు. రైతుల కష్టాలు గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి డిమాండ్ చేశారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వ500



కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించి సహాయక ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. అదే విధంగా గిట్టుబాటు ధరలు కల్పించి రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. పొగాకు రైతుల సమస్యలను ఉన్నదా అధికారులు ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ తరపున నిరంతర పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పొగాకు రైతులు పాల్గొని తమ సమస్యలను వివరించారు రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని కైపు వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# గొడ్డలి పార్టీ మాటలు ప్రజలు నమ్మరు:-కొమరా వెంకట నరసయ్య

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 13:**

జగన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి అనేది అసలు కనిపించకుండా పోయింది. రెండేళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన6 హామీలను నెరవేర్చింది. 23 లక్షల నూతన పెట్టుబడులను తీసుకొచ్చి తద్వారా ఇరవై ఒక్క లక్షల నూతన ఉద్యోగ అవకాశాలను ఈ ప్రభుత్వం కల్పించింది. ఓర్వలేని గొడ్డలి పార్టీ అధినేత ఆ పార్టీ నాయకులు సిగ్గుయుగ్గుల్లేకుండా టిడిపి రెండేళ్ల పాలనలో ప్రజలకు వంచన చేసిందంటూ రోడ్లెక్కడం హాస్యాస్పదమని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య మరియు ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టును 72 శాతం పని పూర్తి చేసిందన్నారు, జగన్ రెడ్డి ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో కనీసం ఒక్క శాతం కూడా పని పూర్తి చేయలేదని వారు విమర్శించారు. అమరావతి అడ్డుకునేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన విశ్వ ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఆ పార్టీ నేతలు ప్రస్తుతం శరవేగంతో సాగుతున్న రాజధాని అమరావతి పనులను అడ్డుకునేందుకు నీతిబాహ్యమైన చర్యలకు పాల్పడుతున్నారని వారు అన్నారు. టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు, ఈరోజు 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం





అమలు జరిగింది. కోటి రెండు లక్షల మంది మహిళలు దివ్యాంగులు ఇప్పటివరకు ఉచితంగా ప్రయాణం చేయడం జరిగింది. 46 లక్షల మంది అన్నదాతలకు 8 వేల కోట్ల 985 కోట్ల రూపాయల ఆర్థిక సహాయంగా అందించిన ఘనత టిడిపిది. చెప్పుకునేందుకు ఏ పథకము వారి హయాంలో చేపట్టకపోవడంతో ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేసిన ఆ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదు అన్నారు. ఇకపోతే కడప జిల్లాకు సంబంధించిన కడప రాజంపేట పార్లమెంటు సభ్యులు అలాగే రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్ రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగలేదని పార్లమెంటుతో మాట్లాడితే వారికి బుద్ధి వచ్చే విధంగా తగిన సమాధానం పార్లమెంటు నుంచి లభిస్తుందని కొమరా వెంకట నరసయ్య అన్నారు. రెండేళ్ల టిడిపి హయాంలో ప్రజలు వంచనకు గురయ్యారని వైఎస్ఆర్ పార్టీ నాయకులు రోడ్లెక్కి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు వినడం ఎప్పుడో మానుకున్నారు. అమరావతి రాజధాని ప్రపంచ రాజధానుల్లో ఒక ప్రముఖ రాజధానిగా పేరు తెచ్చుకో పోతుందన్న కసితో గొడ్డలి పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు తీవ్రస్థాయిలో చేస్తున్నారని వారన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో పోలవరాన్ని అమరావతిని, పూర్తి చేసి గొడ్డలి పార్టీ రాష్ట్రంలో కనిపించకుండా పోయేలా చేయడం ఖాయ మన్నారు. విలేకర్ల సమావేశంలో సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య పామూరు సుబ్రహ్మణ్యం డాక్టర్ శివకుమార కొత్తపల్లి మురళీమోహన్ బి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భ్రమరాంబ మల్లేశ్వర స్వామికి మాస శివరాత్రి అభిషేకాలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 13 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్రపాలకుడిగా విరాజుల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం మాస శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారికి వేదపండితులు ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు ,విశేష అలంకరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు శివనామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు స్వామి వారిని దర్శించుకున్న తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# 2019-24 అరాచక పాలన, గొడ్డలి పాలన చేసింది వైసిపి పార్టీ

## 2024 నుండి ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం యజ్ఞం లా పని చేస్తుంది కూటమి ప్రభుత్వం

## యాగంటి మల్లికార్జున రావు



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 13**

రెండేళ్లలోనే ప్రజల నమ్మకాన్ని 100% నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు అన్నారు. శనివారం మాచర్లలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ వైసీపీ 5 ఏళ్ల విధ్వంసాన్ని, కూటమి 24 నెలల అభివృద్ధిని ప్రజల ముందుంచారు...

**యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ:**

2019-2024 : వైసీపీ అరాచక పాలన – చీకటి అధ్యాయం

**అమరావతి హత్య:**

3 రాజధానుల పేరుతో రాజధాని లేకుండా చేశారు. 33 వేల ఎకరాల భూములిచ్చిన రైతులను 5 ఏళ్లు రోడ్డున పడేశారు. సింగపూర్, జపాన్ కంపెనీలు పారిపోయాయి.

**పోలవరం సర్వనాశనం:** 72% పూర్తైన ప్రాజెక్టును డయాఫ్రం వాల్ దెబ్బతినేలా చేసి 5 ఏళ్లు ఆపేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో కాంట్రాక్టర్‌ను మార్చి ₹2000 కోట్లు దోచుకున్నారు...

**పరిశ్రమలు తరిమికొట్టారు:** అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, రిలయన్స్, అదానీ డేటా సెంటర్ – అన్నీ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. జాబ్ క్యాలెండర్ లేదు, ఋజా లేదు, యువత గంజాయి మత్తులో చిత్తైంది.

**అప్పులు - దోపిడీ:** 13 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రతి తలపై ₹2.5 లక్షల అప్పు పెట్టారు. కరెంట్ చార్జీలు 9 సార్లు పెంచి పేదోడి నడ్డి విరిచారు. ఇసుక, మైనింగ్, లిక్కర్ మాఫియా రాజ్యమేలింది...

వెలుగొండ ప్రాజెక్ట్ ప్రకాశం జిల్లా దాహార్తి తీర్చే ప్రాజెక్టును పట్టించుకోలేదు... టన్నెల్ పనులు పూర్తి చేయకుండా జగన్మోహన్ రెడ్డి ఓపెన్ చేశాడు అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలుగొండ ప్రాజెక్టుని యుద్ధ ప్రాతిపధకంగా పనులు చేస్తూ వచ్చే రెండు,మూడు నెలల్లోనే వెలుగొండ ప్రాజెక్టు టన్నెల్-1 పూర్తి, టన్నెల్-2 పనులు 93%. పూర్తి చేయడం జరిగిందని 2026 ఖరీఫ్‌కి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం జిల్లాకి నీరు అందించడం జరుగుతుందని వెల్లడించారు..

**2024-2026 : కూటమి సుపరిపాలన - పెట్టుబడిదారులకు స్వర్గధారం...**

65,000 కోట్లకు పైగా పింఛన్ల పంపిణీ – 3,000 నుండి 4,000కి పెంపు. 1వ తేదీనే ఇంటికి పింఛన్

ఆడపడుచులకు 4.26 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లులి – 'దీపం-2' ద్వారా ఏటా 3 ఉచిత సిలిండర్లు

తల్లికి వందనం' – 67.27 లక్షల మంది విద్యార్థులకు ₹10,090 కోట్లు. ఒక్కొక్కరికి 15,000

అన్నదాత భరోసా' –

46 లక్షల మంది రైతులకు ₹,985 కోట్లు. కేంద్రం 6,000 + రాష్ట్రం 14,000 R20,000

2019-2024 వైసిపి ప్రభుత్వం లో 9 సార్లు కరెంటు చార్జీలు పెంచి మరియు ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజలు నడ్డి విరిచారని గుర్తు చేశారు.. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం భారీగా కరెంటు చార్జీలు తగ్గించిందని, మరి మహిళా మణులకు రాష్ట్రమంతా ఆర్టీసీ బస్సు ఫ్రీ సౌకర్యం కల్పించిందని అలాగే చేనేత, మగ్గాలకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని 200 యూనిట్ల లోపు వాడే వాజ/రాలకు ఉచిత కరెంట్ ఇస్తుందని వెల్లడించారు..

**ఆటో డ్రైవర్ల సేవలో**

2.90 లక్షల మందికి 436 కోట్లు. ఏటా 10,000

269 అన్నా క్యాంటీన్లు

9.71 కోట్ల భోజనాలు కేవలం ₹5కే మంచి రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందని వెల్లడించారు..

**స్త్రీశక్తి**

మహిళలకు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటికే మహిళా మణులు సద్వినియోగం చేసుకుంటున్నారని వెల్లడించారు.

**మన ఇల్లు - మన గౌరవం'-**

5 లక్షల ఇళ్లు పూర్తి చేయటం జరిగిందని ఒక్కో ఇంటికి ₹2.5 లక్షలు ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలియజేశారు..

**మత్స్యకారుల భరోసా**

1.25 లక్షల కుటుంబాలకు 250 కోట్లు. వేట నిషేధ భృతి 20,000కి పెంపు ద్వారా వారి కుటుంబంలో సంతోషం వ్యక్తం చేసింది కూటమి ప్రభుత్వం వెల్లడించారు.

**అభివృద్ధిలో దూకుడు:**

23 లక్షల కోట్ల పెట్టుబడులు

టిసిఎస్ , గూగుల్, బిపిసిఎల్, రిలయన్స్, ఎల్జి వంటి సంస్థలు వచ్చేశాయి. విశాఖలో టి సి ఎస్ 12,000 ఉద్యోగాలు

**21 లక్షల ఉద్యోగాలు-**

మెగా ఋజ ద్వారా 15,941 టీచర్లు, 5,757 కానిస్టేబుళ్లు, గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్లు ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు..

అమరావతి పునర్నిర్మాణ 65,000 కోట్లతో పనులు మొదలు. హుడకో 11,000 కోట్లు, వరల్డ్ బ్యాంకు 15,000 కోట్లు ఇచ్చింది అని వచ్చే 3 ఏళ్లలో పూర్తి లక్ష్యం గా పెట్టుకుంది కూటమి ప్రభుత్వమని అమరావతి పూర్తయిన తర్వాత భారతదేశానికి దిక్సూచిగా అమరావతి రాజధాని ఉంటుందని వెల్లడించారు..

పోలవరం పరుగులు

డయాఫ్రం వాల్ కొత్తగా కట్టి 2027 డిసెంబర్‌కు నీళ్లిచ్చే టార్గెట్ అని కేంద్రం ప్రభుత్వం ₹12,157 కోట్లు విడుదల చేసిందని వెల్లడించారు.

వైసీపీ హయాంలో 'బటన్ నొక్కుడు' తప్ప అభివృద్ధి శూన్యం. పరిశ్రమలు పారిపోయాయి, యువతకు గంజాయి తప్ప ఉద్యోగం లేదు. కూటమి వచ్చాక 'బటన్ నొక్కుడు'తో పాటు 'భూమి పూజలు' కూడా చేస్తున్నాం. అమరావతి, పోలవరం, భోగాపురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్టు – అన్నీ పరుగులు పెడుతున్నాయి అని వెల్లడించారు.

'సంక్షేమం – అభివృద్ధి' రెండు కళ్లుగా చంద్రబాబు గారు, పవన్ కల్యాణ్ పాలిస్తున్నారు. అందుకే ఇది మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని కొనియాడారు..

2029లో కూడా కూటమి జెండానే ఎగురుతుంది. ఎందుకంటే ప్రజలు 2019-2024 మధ్య లో అరాచకాన్ని చూశారు అని ఇప్పుడు కూటమి ప్రభుత్వ సుపరిపాలన చూస్తున్నారు" అని యాగంటి విలేకరుల సమావేశంలో వెల్లడించారు

# అరకు నియోజకవర్గ కూటమి విస్తృత స్థాయి సమావేశానికి జనసైనికులు భారీగా హాజరు కావాలి

## జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి

**అనంతగిరి జనసముద్రం న్యూస్ జూన్ 14**

అనంతగిరి మండల జనసేన కుటుంబ సభ్యులకు, మండల పంచాయతీ నాయకులకు, గ్రామ కమిటీ సభ్యులకు, బూత్ కమిటీ నాయకులకు మరియు జనసైనికులందరికీ నమస్కారం.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అరకు నియోజకవర్గ స్థాయిలో కూటమి విస్తృత స్థాయి సమావేశాన్ని ఈ నెల 15వ తేదీ సోమవారం అరకు కేంద్రంలో నిర్వహించనున్నట్లు జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి తెలిపారు.

ఈ సమావేశం తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి డా శ్రీ దొన్ను దొర గారు, జనసేన పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి శ్రీ చెట్టి చిరంజీవి గారు, భారతీయ జనతా పార్టీ అరకు నియోజకవర్గ అధ్యక్షురాలు శ్రీమతి మట్టం శాంతకుమారి గారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయబడిందన్నారు.

ఈ సమావేశంలో పంచాయతీ, బూత్ కమిటీలు,



మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి నాయకులు పాల్గొని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, కూటమి సమన్వయం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు మార్గనిర్దేశనం చేయనున్నారని పేర్కొన్నారు.

అనంతగిరి మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, యువజన విభాగ సభ్యులు, గ్రామ కమిటీలు, బూత్ కమిటీ ప్రతినిధులు ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిట్టం మురళి కోరారు.

సోమవారం ఉదయం 9:45 గంటలకు అరకు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

అలాగే సమావేశానికి హాజరయ్యే జనసైనికులందరూ పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ ఎరుపు కండువా ధరించి రావాలని, తమ బైక్‌లు మరియు కార్లపై జనసేన పార్టీ జెండాలు ఏర్పాటు చేసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద ఎత్తున జనసేన శ్రేణులు హాజరై పార్టీ బలాన్ని చాటాలని, కూటమి ఐక్యతను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నందలూరు రైల్వే స్టేషన్ సంబంధించిన పలు సమస్యలు, చమర్తి జగన్మోహన్ రాజు వినతి పత్రం, రైల్వే జీఎం గారికి, సమస్యలు తెలియజేయడమైనది,మంటపం పల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యాల కల్పనకు వినతి

## సౌత్ రైల్వే జీఎం సందీప్ మాథూర్‌ను కలిసిన టీడీపీ నాయకులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 13:**

ఒంటిమిట్ట మండలంలోని మంటపం పల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన వసతులను కల్పించాలని కోరుతూ టీడీపీ నాయకులు సౌత్ రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సందీప్ మాథూర్ను కలిసి శనివారం వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంటపం పల్లి రైల్వే స్టేషన్ పరిధిలో రోజూ వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, తగిన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

ముఖ్యంగాప్రయాణికులకు విశ్రాంతి తీసుకునేందుకు వేచి ఉండే గదులు, షెల్టర్లు, తాగునీటి సదుపాయం, కూర్చునే బెంచీలు తదితర వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని

మంటపంపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని జీఎంను కోరినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రైల్వే అధికారులు సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ



ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, ఒంటిమిట్ట జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, మండల టీడీపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, వినీ, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram